ప్రజాశక్తి

మంగళవారం 11 మార్చి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

అంగన్వాడీల నినాదాలతో హోరెత్తిన ధర్నాచౌక్

విజయవాడ ధర్నా చౌక్‌లో నినదిస్తున్న అంగన్‌వాడీలు

అలంకార్ సెంటర్ రోడ్డుపై బైఠాయించిన అంగన్‌వాడీలు

- కిక్కిరిసిన అలంకార్ సెంటర్
- సమస్యల పరిష్కారానికి హెచ్చరిక
- భారీగా పోలీసు బందోబస్తు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రభుత్వం, పోలీసుల నిర్బంధాలను సైతం అధిగమించి రాష్ట్రం నలుమూలల నుండి విజయవాడ చేరుకున్న వేలాది మంది అంగన్‌వాడీలు సోమవారం చేపట్టిన "చలో విజయవాడ"ను విజయవంతం చేశారు. అలంకార్ సెంటరులోని ధర్నాచౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. ప్రభుత్వాలు మారినా తమ సమస్యలు పరిష్కారం కాలేదని, పని భారం తగ్గలేదని, రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్పు చేస్తూ వెంటనే జీఓ ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి), ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి అంగన్‌వాడీలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ధర్నా చౌక్ అంగన్‌వాడీలతో కిక్కిరిసిపోయింది. అలంకార్ సెంటర్ (మిగతా 2లో)

అంగన్‌వాడీల మహాధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింగరావు

గ్రంథావిష్కరణ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

మాతృభాషతోనే జ్ఞానం

- కమ్యూనికేషన్‌కు మాత్రమే ఇంగ్లీష్ అవసరం
- నోరి దత్తాత్రేయుడు రచించిన మంటాడు టు మ్యాన్ హ్యాటన్ గ్రంథావిష్కరణలో సిఎం చంద్రబాబు

వార్త మెయిన్‌లో

పేదలకు సొంతిల్లు దూరం !

- కృష్ణాజిల్లాలో లబ్ధిదారులు 88,438 మంది
- నాలుగేళ్లలో పూర్తయినవి 28,371, రద్దయినవి 28,629
- ఏళ్ల తరబడి నిర్మాణ దశలో 31,447 గృహాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పేదల సొంతింటి కలను నెరవేర్చుతామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు పూర్తి స్థాయిలో కార్యాచరణకు నోచుకోవడం లేదు. అరకొరగా అందిస్తున్న ప్రభుత్వ సాయంతో పేదలు సొంతింటి నిర్మాణానికి ఏ మాత్రమూ చాలడం లేదు. పిఎంఎవై, వైఎస్సాఆర్ హౌసింగ్ స్కీం గృహ నిర్మాణాలను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతుంది. ఈ స్కీంలో జిల్లాలో మంజూరైన 28,629 గృహాలను లబ్ధిదారులు నిర్మించుకోలేకపోవడంతో ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా పిఎంఎవై స్కీంకు ఎంపికైన 4,120 మంది లబ్ధిదారులు ప్రభుత్వ సాయానికి ఎదురు చూస్తున్నారు.

ప్రధానమంత్రి అవాస్ యోజన (పిఎంఎవై), వైఎస్సార్ హౌసింగ్ అర్బన్, రూరల్ స్కీంలలో జిల్లాలో 88, 438 మందిని గృహ నిర్మాణ లబ్ధిదారులుగా గుర్తించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకంలో 28,371 మంది మాత్రమే గృహాలు నిర్మించుకోగలిగారు. ప్రభుత్వం ఇచ్చే సాయం చాలకపోవడంతో 31,447 మంది లబ్ధిదారుల గృహాలు వివిధ స్థాయిల్లో అసంపూర్తిగా మిగిలిపోయాయి. మొత్తంగా పరిశీలించినప్పుడు నాలుగేళ్ల కాలంలో పూర్తయిన గృహాలకన్నా అసంపూర్తిగా ఉన్నవి, రద్దయిన గృహాలే 60,075 ఉన్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 350 చదరపు అడుగుల గృహ నిర్మాణానికి ఒక్కో లబ్ధిదారుడు సగటున రూ. 6 లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. లబ్దిదారులకు రూ. 1.80 లక్షలు మాత్రమే ప్రభుత్వ సాయం అందుతోంది. దీంతో లబ్ధిదారుల్లో అత్యధికులు గృహాలను నిర్మించుకోలేక పోతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ సాయాన్ని పెంచాలని గృహ నిర్మాణ లబ్ధిదారులు కోరుతున్నారు.

పిఎంఎవై నిధుల మంజూరులో జాప్యం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిఎంఎవై అర్బన్ రూరల్ స్కీంలకు దరఖాస్తులను స్వీకరించింది. తాజాగా జిల్లాలో 4,120 మంది లబ్ధిదారులను గుర్తించారు. జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి నివేదిక అందించింది. అయితే నిధులు మంజూరులో జాప్యం జరగడంతో లబ్ధిదారులు ఆందోళన పడుతున్నారు.

11-3-2025 మంగళవారం

ఇఫ్తార్ (సాయంత్రం) : 6.22

12-03-2025 బుధవారం

సహర్ (ఉదయం) : 5.00

సర్దు 'పోటు'పై ప్రజాగ్రహం

సిపిఎం ప్రజా చైతన్యయాత్ర ఎదుట విద్యుత్ భారాలపై గగ్గోలు

ప్రజాశక్తి-వన్‌టౌన్

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిపిఎం ప్రజా చైతన్యయాత్ర ఎదుట విద్యుత్ భారాలపై ఆమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సోమవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 50వ డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో సిపిఎం ప్రజా చైతన్యయాత్ర సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, కార్పొరేటర్ బోయి సత్యబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా స్థానికులను కలుసుకుని సమస్యలు తెలుసుకున్నారు. చిరు వ్యాపారులను కలుసుకుని స్మార్ట్ మీటర్లు వల్ల పెరిగిన విద్యుత్ భారాల వివరాలు సేకరించారు. స్మార్ట్ మీటర్లు బిగించిన అనంతరం విద్యుత్ బిల్లులు మరింత పెరిగాయని చిరు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు దీపం పథకం ద్వారా సబ్సిడీ సకాలంలో అందటం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దీపం పథకం సబ్సిడీకి అనర్హులు చేశారని వాపోయారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలపై కూటమి ప్రభుత్వం ప్రజలను వంచిస్తోందన్నారు. శాసనసభ వేదికగా మంత్రి విద్యుత్ ఛార్జీలను పెంచలేదని చెప్పడం (మిగతా 2లో)

చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న సిపిఎం నేత బాబూరావు, కార్పొరేటర్ సత్యబాబు

అర్జీల పరిష్కారంలో అగ్రస్థానంలో నిలపాలి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు కషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులతో కలిసి ప్రజల నుంచి 152 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతా ప్రమాణాల మేరకు పరిష్కరించడం ప్రధానమని, అధికారులు అర్జీదారునితో నేరుగా మాట్లాడి, సమస్య పరిష్కారానికి కషిచేయాలన్నారు. అర్జీల పరిష్కార నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేకంగా దష్టిసారిస్తోందని, డివిజనల్, మండలస్థాయిలోనూ గ్రీవెన్స్‌డేను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జాతీయ యువజనోత్సవాల్లో పిబి సిద్ధార్థ జయకేతనం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జాతీయ యువజనోత్సవాల్లో కష్ణా యూనివర్సిటీ పరిధిలో పోటీపడ్డ ఆరు అంశాల్లోనూ గెలుపొంది 6వ సారి ఓవరాల్ ఛాంపియన్షిప్ తో విజయవాడ పి.బి.సిద్ధార్థ కళాశాల విజయకేతనం ఎగరవేసింది. సోమవారం ఉదయం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కష్ణా విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ బసవేశ్వరరావు విజేతలకు పతకాలు, ప్రశంసపత్రాలు అందజేశారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నోయిడాలోని ఎమిటీ వర్సిటీలో మార్చి 3-7 తేదీల్లో నిర్వహించిన క్లాసికల్ వోకల్, ఇండియన్ గ్రూప్ సాంగ్, మెహందీ అంశాల్లో పి.బి. సిద్ధార్థ మొదటి బహుమతులు గెలుచుకుని తన సత్తా చాటుకుంది. కాగా, క్లాసికల్ ఇన్ స్ట్రుమెంటల్ (తంత్రీవాయిద్యం..పెర్కషన్..) విభాగంలో ద్వితీయ బహుమతి, తంత్రీయేతర నాన్ పెర్కషన్ సంగీతవిభాగంలో, 9 మందితో కూడిన ఫోక్ ఆర్కెస్ట్రా గ్రూప్ సాంగ్ అంశంలో తతీయ బహుమతులు గెలుచుకుంది. మొత్తంమీద సంగీత విభాగంలో జాతీయస్థాయిలో 3వ స్థానంలో నిలిచింది. గత 6 సంవత్సరాలుగా కష్ణా యూనివర్సిటీ పరిధిలో 6 అంశాల్లో మొదటి స్థానంలో నిలుస్తూ, సౌత్ పోటీల్లో కూడా విజేతగా నిలుస్తూ జాతీయస్థాయిలో ఓవరాల్ చాంపియన్షిప్ తో సిద్ధార్థ సరికొత్త చరిత్ర సష్టించిందని కన్వీనర్ డాక్టర్ బి. జయప్రకాష్ పేర్కొన్నారు. గతంలో బెంగళూరులో జైన్ యూనివర్సిటీలో, లూథియానాలోని పంజాబ్ అగ్రికల్చరల్ వర్సిటీలో జరిగిన అంతర విశ్వవిద్యాలయాల జాతీయ యువజనోత్సవ పోటీల్లో కూడా సిద్ధార్థ ఓవరాల్ ఛాంపియన్షిప్ తో విజేతగా నిలిచిందని కోఆర్డినేటర్ ఎం. శివరంజని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, పి.బి. సిద్ధార్థ ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డెంటల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.రామోజీ తదితరులు పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. విజేతలకు వారు కళాశాలకు చెల్లించిన ఫీజు వాపసు చేస్తూ మరిన్ని ఆర్థిక ప్రోత్సాహకాలు అందచేస్తున్నట్లు వారు ప్రకటించారు.

మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

MVOP 15/2024

అల్లు ప్రసాద్ మరియు మరొకరు ....పిటిషనర్లు

వర్సెస్

పఠాన్ అంజాద్ వగైరాలు ....రెస్పాండెంట్లు

To

R3) అల్లాడ సత్యనారాయణ మూర్తి
D.NO. 61/21-14/1 అయ్యప్ప స్వామి రోడ్డు,
రామలింగేశ్వర నగర్, విజయవాడ, ఎన్టీఆర్ కృష్ణ జిల్లా.

పై నెంబర్ పిటిషన్ పిటిషనర్ల కుమార్తె మోటర్ వాహనం ప్రమాదం వలన మరణించగా పరిహారము కోరుచూ పిటిషన్‌ను దాఖలు చేశారు కాగా ఇందులో మూడో రెస్పాండెంట్ వారికి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నరు కావున కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయుటకు అవసరమగు ఉత్తర్వులు కోర్టు వారు దయ సూచించుచు తేది 21.03.2025 కి వాయిదా వేసినారు కావున పై కోర్టు వారి తేదీన ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేనియెడల మీ పరోక్షమునందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
పెగడ శ్రీనివాసులు
న్యాయవాది ఒంగోలు

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.144/2023

పరుచూరి సీతారాములు ...వాది

Vs

జవ్వాంగుల వెంకట రఘునాథ్ బాబు ...ప్రతివాది

TO :

జవ్వాంగుల వెంకట రఘునాథ్ బాబు తండ్రి కృష్ణమూర్తి రైల్వే ఉద్యోగి R/o A -1, AB రెసిడెన్సి, పడమట లంక విజయవాడ టౌన్, ఎన్టీఆర్ కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీస్ అమలు జరగని కారణంచే శ్రీయుత పై కోర్టు వారు ఈ న్యూస్ పేపర్ ద్వారా మీకు నోటీసు ఇచ్చుటకు ఆర్డరు వేసియున్నారు. కావున పై దావాలో మీకు ఏవైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ: 04.04.2025 న ఉదయం 10.30 గం లకు పై శ్రీయుత కోర్టు వారి ఎదుట మీరు కానీ, మీ తరపు లాయర్ గారి ద్వారా కానీ హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీయుత పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 04.04.2025

ఇట్లు
మునగా వెంకట సాయి కుమార్
బి.ఏ, బి.ఎల్.
వాది తరపు అడ్వకేట్
సెల్ నెం:7013130889

పలు అంశాలు మళ్లీ వాయిదా

ప్రజాశక్తి-విజయవాడ: నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన సోమవారం స్థాయి సంఘం సాధారణ సమావేశం జరిగింది. 58 అంశాలతో కూడిన అజెండాపై మొక్కుబడి చర్చ జరిగింది. ఆర్థిక, ఉద్యోగులకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై ఏవిధమైన చర్చకు తావివ్వకుండానే ఏకపక్షంగా ఆమోదించేసుకున్నట్లు సమాచారం. మొదటి నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న అజెండాలోని రెండు, మూడవ అంశాలను యదావిధిగా మరలా అజెండాలోకి తీసుకొచ్చి, వాటిని వాయిదా వేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2020 శానిటేషన్ నిర్వహణకు సంబంధించి వేర్వేరు రెండు పద్దుల కింద సదరు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన రూ.33,60 లక్షలకు సంబంధించిన అంశాలు వాయిదా పడ్డాయి. కృష్ణలంక బాలాజీ నగర్ కర్మల భవనం మూడు సంవత్సరాల లీజు అంశాన్ని వాయిదా వేశారు. బహిరంగ వేలంలో రూ. 3.17 లక్షల హెచ్చు టెండర్‌కు జి శ్రీనివాసరావు అనే గుత్తేదారుడు ఆఫర్ చేసిన దానిని సమావేశం వాయిదా వేసింది. అలాగే ఇదే ప్రాంతంలోని అమెరికన్ హాస్పిటల్ దగ్గరలోని కర్మల భవన్ మూడు సంవత్సరాల లీజుకు ఇచ్చే అంశాన్ని వాయిదా వేశారు. జి శ్రీనివాసరావు అనే కాంట్రాక్టర్ ఏడాదికి రూ.6.05 లక్షలు అద్దె చెల్లిస్తానని బహిరంగ వేలంలో పాల్గొని పాడిన అంశం వాయిదా పడింది. ఆయా ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, కచ్చా డ్రైయిన్ల నిర్మాణాలకు సంబంధించిన కోట్లరూపాయల విలువ చేసే పలు పనులకు సంబంధించిన అంశాలను సమావేశం ఆమోదిస్తూ తీర్మానించింది.

మొదటిపేజీ తరువాయి

సర్దు'పోటు'పై ప్రజాగ్రహం

మోసపూరితమన్నారు. విద్యుత్ బిల్లులు పెరిగాయని రాష్ట్ర ప్రజలందరూ తీవ్ర ఆందోళన చెందుతుంటే మంత్రి వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రకటనలు చేయటం శోచనీయమన్నారు. 2022-23 సంవత్సరాలకు సంబంధించిన రూ.15,450 కోట్ల సర్దుబాటు ఛార్జీల భారాన్ని కూటమి ప్రభుత్వం మోపిందని తెలిపారు. ఇది కాకుండా ప్రతి నెలా యూనిట్‌కు 40 పైసలు అదనంగా సర్దుబాటు ఛార్జీలు వసూలు చేస్తున్నారని చెప్పారు. 2014-19 సంవత్సరాలకు సంబంధించిన ట్రూ అప్ ఛార్జీలను గత 33 నెలలుగా వసూలు చేస్తూనే ఉన్నారరని చెప్పారు. వైసిపి బాటలోనే టిడిపి ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. వైసిపి, టిడిపిలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి విద్యుత్ భారాలను పెంచటం గర్హనీయమన్నారు.స్మార్ట్ మీటర్ల వల్ల వినియోగదారులపై మరింత భారం పడుతుందన్నారు. భవిష్యత్తులో సాయంత్రం ఆరు గంటల నుండి వినియోగించే విద్యుత్‌పై అదనపు ఛార్జీ వసూలు చేసే "టైమ్ ఆఫ్ ది డే" విధానాన్ని కూటమి సర్కార్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే గత ఒప్పందాలపై విచారణ జరపాలని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారం నుండి ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు గురప్ప, దుర్గారావు, చినబాబు, సలీం తదితరులు పాల్గొన్నారు.

హోరెత్తిన ధర్నా చౌక్

నుంచి రోడ్డు మొత్తం మూసివేసి రోడ్డుపైనే బైఠాయించారు. ధర్నా చౌక్ నాలుగు వైపుల ఎక్కడికక్కడ ఇనుప బారికేడ్లతో పోలీసులు కట్టడి చేశారు. ధర్నా చౌక్‌తోపాటు దాని పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా అంగన్‌వాడీలే కనిపించారు. రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్ అంగన్‌వాడీల రాకతో రద్దీగా మారాయి. తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా ఆయా జిల్లాలకు చెందిన అంగన్‌వాడీలు పెద్ద సంఖ్యలో ధర్నా చౌక్‌కు చేరుకుంటూనే ఉన్నారు. ఉదయం 9 గంటలకే ధర్నా చౌక్ మొత్తం కిక్కిరిసిపోవడంతో 9.30 గంటలకే ధర్నా ప్రారంభమైంది. పిలుపునిచ్చిన మూడు సంఘాలకు చెందిన రాష్ట్ర, జిల్లా నేతలు 10 గంటలలోపే ధర్నా చౌక్‌కు చేరుకున్నారు. డిసిపి స్థాయి అధికారి నుంచి ఎసిపిలు, ఆయా స్టేషన్ల సిఐలు, పదుల సంఖ్యలో ఎస్‌ఐలు, వందల సంఖ్యలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. మహిళా కానిస్టేబుళ్లు పెద్ద సంఖ్యలో వచ్చి ధర్నా చౌక్ పరిసర ప్రాంతాల్లో పహారా కాశారు. ధర్నాచౌక్‌తో పాటు లెనిన్ సెంటర్‌లో పోలీసు వాహనాలను సిద్ధంగా ఉంచారు. అవసరమైతే అంగన్‌వాడీలను అరెస్ట్ చేసేందుకు పోలీసులు ఒక వ్యూహం ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలను, రోప్‌పార్టీలను అందుబాటులో ఉంచుకున్నారు. విజయవాడ ధర్నాకు ఆయా జిల్లాల నుంచి బయలు దేరిన అనేక మంది అంగన్‌వాడీలను ఆయా జిల్లాల్లోనే పోలీసులు నిలుపుదల చేశారు. అయినా వారి కన్ను కప్పి, ప్రయివేటు వాహనాలు, ఆర్టీసి, రైళ్లలో ఇక్కడికి అతి కష్టంపై చేరుకున్నారు. భారీ సంఖ్యలో ధర్నాకు తరలివస్తున్న అంగన్‌వాడీల కదలికలను ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాల్లో చిత్రీకరించారు. ఆ చిత్రాలను, ధర్నా సమాచారాన్ని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్‌కు, అక్కడి నుంచి రాష్ట్ర డిజిపి, రాష్ట్ర హోం మంత్రికి, ప్రభుత్వానికి పంపేందుకు ప్రత్యేకంగా ఓ పోలీసు బృందం పనిచేసింది. అంగన్‌వాడీలను మహాధర్నాకు వెళ్లనీయకుండా ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పనులను వారికి పురమాయించింది. దానిని పక్కన పడేసి, సంబంధిత అధికారులు, పోలీసులు, ఇతర అధికారుల బెదిరింపులు, హెచ్చరికలు, అరెస్ట్‌లు, హౌస్ అరెస్ట్‌లు, కేసులను సైతం లెక్క చేయకుండా ధర్నాకు తరలి వచ్చినట్లు ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు అంగన్‌వాడీలు ప్రజాశక్తికి తెలిపారు. ధర్నాకు వెళ్లినట్లయితే తొలగిస్తామని, అంగన్‌వాడీ సెంటర్లలో శిక్షణా శిబిరాలకు హాజరుకావాలని... ఇలా పలు రూపాల్లో ప్రభుత్వం వత్తిడి తెచ్చింది. కేంద్రాల సూపర్‌వైజర్లు, పిఒ, ఎపిఒలు, సిడిపిఒలు, చివరకు స్థానిక ఎమ్మెల్యేలకు సైతం అంగన్‌వాడీలను విజయవాడ ధర్నాకు వెళ్లనీయకుండా చూడాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినా..వాటన్నింటినీ లెక్క చేయకుండా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ నిర్బంధాన్ని సైతం అధిగమించి విజయవాడకు చేరుకుని ఎండలో సైతం ధర్నాకు దిగారు. వేలాది మంది నడిరోడ్డుపైనే ఆందోళన చేపట్టారు. అక్కడే భోజనాలు చేశారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని మంచినీటి సదుపాయం కోసం ఆయా సంఘాల వారు పెద్ద సంఖ్యలో క్యాన్లను ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీల నినాదాలతో ధర్నా చౌక్ దద్దరిల్లింది. కనీస వేతనం రూ. 26 వేలు చేయాలని, గ్రాట్యూటీ అమలుచేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని కోరుతూ అంగన్‌వాడీలు చేసిన నినాదాలు హోరెత్తాయి. అంగన్‌వాడీల పట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం, గత వైసిపి ప్రభుత్వం వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరు, వాటి వైఖరి, అంగన్‌వాడీల సమస్యలు, గత 44 రోజుల అంగన్‌వాడీల పోరాటాల అనుభవాలు తదితర అంశాలపై నేతలు చేసిన ప్రసంగాలను అంగన్‌వాడీలు ఆద్యంతం ఆసక్తిగా విన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

రింగు రోడ్డు శాఖ
మెరిస్ స్టెల్లా కాలేజి దగ్గర, K.P నగర్, విజయవాడ -08
ఫోన్ నెం. 0866-2473187, 2477326
Email- ubin0801348@unionbankofindia.bank

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్థుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.

ఇందుమూలముగా సాధారణ ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రింగు రోడ్డు శాఖ కు తనఖా పెట్టినారు, ఈ క్రింది ఉదహరించిన ఆస్తిని ఆధికృత అధికారి అయిన దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు **ది. 21-03-2024** తేది నాటికి బకాయి పడిన సొమ్ము **రూ. 25,57,198.59**పై (అక్షరాల ఇరవై ఐదు లక్షల యాభై ఏడు వేల నూట తొంభై ఎనిమిది మరియు యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఇతర ఖర్చులు తిరిగి చెల్లించనందున **ది.27-03-2025** తేది న అధికృత అధికారి అయిన దిగువ సంతకందారు ఇ-వేలం ద్వారా ఆస్తులను అమ్ముటకు నిర్ణయించడమైనది."ఎక్కడ ఏది ఉన్నదో అది" "ఎలా ఉన్నదో అలా " "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన అమ్మబడును.

ఋణగ్రహీత(లు) మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా: **1) శ్రీ షేక్ గౌస్ బాషా, తండ్రి: శ్రీ షేక్ దస్తగిరి బాషా, 2) శ్రీమతి షేక్ సనా సుల్తానా, భర్త: షేక్ దస్తగిరి బాషా,** 2వ క్రాస్, పటేల్ లేఅవుట్, చీమసంద్ర గ్రామం, బెంగళూరు, కర్ణాటక-560049 & డి.నెం.32-46, బొమ్మల కాలని, ఖిల్లా రోడ్డు, కొండపల్లి, యన్.టి.ఆర్ జిల్లా-521228. & ఫ్లాట్ నెం.201, 1వ అంతస్తు, శేషాద్రి నిలయం అపార్ట్‌మెంట్స్, శాలిపేట, పద్మావతి గార్డెన్స్ దగ్గర, పోరంకి, విజయవాడ-521137.

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్డ్-ఏ: కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, పోరంకి గ్రామం మరియు పంచాయతి, ఆర్.యస్.నెం.312/5, ఫ్లాట్ నెం.4,5,6లో మొత్తం 713.25 చ॥గ॥ల ఇంటి స్థలంలో 47.55 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిశ్చితపు వాటా ఈ దిగువ హద్దులలో **తూర్పు:** కీలారు కుటుంబరావు గారి ఆస్థి-111.11 అ॥లు, **దక్షిణం:** వెలివెల రామ తులసమ్మ మరియు ఇతరులు అమ్మిన ఆస్థి-57.9 అ॥లు, **పడమర:** 33 అడుగుల వెడల్పు రోడ్డు-111.11 అ॥లు, **ఉత్తరం:** కోగంటి రాజేంద్రప్రసాద్ గారి ఫ్లాట్ నెం.3 ఆస్థి-57.9 అ॥లు. షెడ్యూల్డ్-బి: పైన తెలుపబడిన షెడ్యూల్-ఏ ఆస్తిలో నిర్మించిన "శేషాద్రి నిలయం అపార్ట్‌మెంట్స్"లో మొదటి అంతస్తులో 889 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 160 చ॥అ॥ల కామన్ ఏరియా, 60 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా మరియు సామన్య సౌకర్యాలు నీరు, డ్రేనేజి, దారి మరియు మెట్లు, ఇతర సౌకర్యాలతో గల ఫ్లాట్ నెం. 201 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** కామన్ కారిడార్, మెట్లు & ఓపెన్ టూ స్కై, **పడమర:** ఓపెన్ టూ స్కై, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.

రిజర్వు ధర రూ. 32,02,000/- **ధరావత్తుధర రూ .3,20,200/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **https://baanknet.com.** and**https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/చీఫ్ శ్రీమతి మనీషా ఠాకూర్ మేనేజర్‌ను సంప్రదించగలరు. ఫోన్:9786792969 (M), బ్రాంచ్ మెయిల్ ఐడి: **ubin0801348@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటిసుగా పరిగణించవలెను.

తేది : 07-03-2025 **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

36వ రోజుకు వెటర్నరీ విద్యార్థుల నిరాహార దీక్ష

ప్రజాశక్తి-గన్నవరం : పశు సంపదను వద్ధి చేయటం లో ముఖ్యపాత్రను పోషిస్తున్న పశు వైద్యులు, వెటర్నరీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రాకపోవడం పట్ల విద్యార్థులు తీవ్రతం చేస్తున్నారు. స్టైఫండ్ కోసం గన్నవరం వెటర్నరీ కళాశాలలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన సోమవారానికి 36 రోజుకు చేరింది. నిరాహార దీక్షలో పాల్గొన్న నరసింహ, తిరుమల, అంజలి, మధురి, అభిషేక్, పల్లవి కూర్చున్నారు. వారికి మద్దతుగా విద్యార్థులంతా దీక్షలో పాల్గొన్నారు. చదువుతూ పోరాడు అన్న నినాదాన్ని ఆచరణలో పెట్టామని విద్యార్థులు అంటున్నారు. అనంతరం విద్యార్ధి నాయకులు విజయవాడలోని కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న విద్యార్థులు

గ్రామపంచాయతీ కార్యాలయం, పైడూరుపాడు

విజయవాడ రూరల్ మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.06/2025 **టెండరు ప్రకటన** **తేది : ది.07.03.2025**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పైడూరుపాడు గ్రామ పంచాయితీ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతి పై ది.01.04.2025 నుండి ది.31.03.2026 వరకు అనగా ఒక సంవత్సరము కాలము పనిచేయుటకు వ్యక్తుల సేవల నిమిత్తం సీల్డు టెండర్లు ఆహ్వానించటమైనది. ఆసక్తి గల వ్యక్తులు నుండి ది.13-03-2025 వ తేది మధ్యాహ్నం 2-00 గం.ల లోపు గ్రామ పంచాయితీ కార్యదర్శి గారిచే గానీ వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడి అదే రోజున మధ్యాహ్నం గం. 2-00 లకు హాజరైన టెండరు దారుల సమక్షములో తెరవబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ కార్యాలయము నందు టెండర్ షెడ్యూలు పొంది, నిర్ణీత ధరావతు సొమ్ము చెల్లించి, రశీదును టెండర్ షెడ్యూలుకు జతపరచి టెండరు దాఖలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామ పంచాయితీ కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును. ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు దిగువ సంతకందారు అధికారము కలిగియున్నారు.

షెడ్యూలు

పైడూరు పాడు గ్రామపంచాయతీ పరిధిలో 2025-26 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి ది. 31-3-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులకు వ్యక్తుల సేవల నిమిత్తం

వ.నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు మొత్తము
1	స్వీపరు	5 మంది వ్యక్తులు	రూ.200/-
2.	ఎలక్ట్రీషియన్	1 వ్యక్తి	రూ.200/-
3.	కంప్యూటర్ ఆపరేటర్	1 వ్యక్తి	రూ.200/-
4.	నీటి సరఫరా సిబ్బంది	3 మంది వ్యక్తులు	రూ.200/-

గమనిక:- 1) గతంలో పనిచేసిన ప్రాధాన్యత ఇవ్వబడును గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీత భత్యములు ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు ఏ కారణం చేతనైనా టెండరు రద్దు చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడవు.

సం॥ వేముల సీతారామయ్య,
సర్పంచ్,
గ్రామపంచాయతీ, పైడూరుపాడు

సం॥ బి.మహేష్‌కుమార్,
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పైడూరుపాడు

గ్రామ పంచాయతి కార్యాలయము, గూడూరు

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. 7/2025 **తేది:07-03-2025**

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, గూడూరు గ్రామపంచాయతీలో ది.01-04-2025 నుండి ది. 31-3-2026 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 15-3-2025వ తేదీ మధ్యాహ్నం 2-00 గం.ల నుండి 3-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి గారిచేగానీ వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు సాయంత్రం 3-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొన వచ్చును.

వ.నెం.	పని వివరము	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్వీపర్లు -5 మంది	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రం
2.	మంచినీటి సరఫరా నిర్వహణ పనులు -2 మంది (ఇద్దరు)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రం
3.	వీధి దీపముల నిర్వహణ మరియు స్విచ్‌బోర్డు ఆపరేటరు పనులు - 2 మంది (ఇద్దరు)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రం
4.	పారిశుధ్య ట్రాక్టర్ డ్రైవర్-1 (ఒకరు)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు లేదా హామీపత్రం

నోట్ : పంచాయతీ నిధుల నిల్వలను బట్టి వేతనములు చెల్లింపులు జరుపబడును.

సం/- టి.వి.వి.భాస్కరరావు
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, గూడూరు

గ్రామ పంచాయతీ కార్యాలయం, పెదఆవుటపల్లి

ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా.

టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం: 3/2025-2026 **తేది.07-03-2025**

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, పెద ఆవుటపల్లి పంచాయతీ నందు ఈ దిగువ తెల్పిన పనులు నిర్వహించుటకు గ్రామ కాంట్రాక్టు లేబరు ఏజన్సీ పద్ధతి ద్వారా తీసుకొనుటకు టెండరులు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది.15-03-2025 తేదీన శనివారం మధ్యాహ్నము గం.12-00 లకు కార్యదర్శి గారిచే లేక వారి అనుమతి పొందిన వారిచే గాని పంచాయితీ కార్యాలయములో టెండర్లు స్వీకరించబడును. తదుపరి మధ్యాహ్నం గం.3-00 లకు హాజరైన వారి సమక్షంలో టెండర్లు తెరవబడును. కావున ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరములు	పనివారి సంఖ్య	టెండరు డిపాజిట్టు	కాలపరిమితి
1.	పారిశుధ్య పనుల కొరకు	10	రూ 1000/- లు (ఒక్కొకరికి)	01-04-2025 నుండి 31-04-2026 వరకు (ఒకసంవత్సరం)
2.	వాటర్ వర్కు	8	-డిటో-	-డిటో-
3.	వీధి లైట్లు	2	-డిటో-	-డిటో-
4.	ట్రాక్టర్ డ్రైవర్ (లైసెన్సు)	1	-డిటో-	-డిటో-
5.	కంప్యూటర్ ఆపరేటరు	1	-డిటో-	-డిటో-

నోటు : 1) నిధులు నిల్వను బట్టి నెలకు ఒక పర్యాయము సొమ్ము చెల్లించబడును.
2) డిపాజిట్లు చెల్లించని వారి టెండర్లు స్వీకరించబడవు
3) పనిలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
4)ఏకారణము చేతనైను టెండరు వాయిదా వేయు అధికారము గ్రామపంచాయతీ కార్యదర్శికి అధికారము గలదు
5)వ్యక్తులు పనులకు సరిగా హాజరు కాకపోతే పనిలోనుండి తీసివేయబడును.

బి.తిరుపతమ్మ
సర్పంచ్,
గ్రామపంచాయతీ, పెద ఆవుటపల్లి.

జె.యోహాను
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పెద ఆవుటపల్లి.
ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణాజిల్లా, అవనిగడ్డ గ్రామ డోర్ నెం.5-336రు కాపురస్తులు అందే వెంకటేశ్వర్లు గారి కుమారుడు అందే సాంబశివరావు అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ చేయునది ఏమనగా-

నా క్లయింట్ తెలియచేయునది ఏమనగా ది.25-02-2025న పెద ఓగిరాల గ్రామములో వారికి గల భూమి కొలతల నిమిత్తం పెద ఓగిరాల గ్రామం వచ్చి, కొలతల అనంతరం తన వద్ద గల దస్తావేజు నెం.34/ 1974 మరియు 5627/2023రు ఒరిజినల్ దస్తావేజు లకు ఫోటోస్టాట్ తీయించుకొనుటకు గాను పొలం దగ్గర నుండి పెద ఓగిరాల సెంటర్కు ఉదయం సుమారు గం. 12-00ల సమయంలో వెళ్లు చుండగా దారి మధ్యలో సదరు దస్తావేజులో ఎక్కడో పోయినవి. సదరు దస్తావేజుల కొరకు ఎంత వెదికిననూ దొరకలేదు. కావున పై తెల్పిన దస్తావేజు నెం. 34/1974 మరియు 5627/2023రు ఒరిజినల్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నా అడ్రస్సుకు గాని లేక పై తెల్పిన నా క్లయింటు అడ్రస్సుకు గాని అందచేయ వలసినది లేదా నా సెల్ నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాను.

ఉయ్యూరు
8.10-03-2025

ఇట్లు
సదర్ల ప్రసాదరావు న్యాయవాది
డోర్ నెం.7 - 318, ఫ్లోరా స్కూలు దగ్గర
ఉయ్యూరు-521 165 కృష్ణాజిల్లా.
సెల్ నెం.94401 83379

బహిరంగ ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామ డోర్ నెం. 11-490రు కాపురస్తులు చేబ్రోలు కోటేశ్వరరావు గారి చేబ్రోలు రామారావు అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియ చేయునది ఏమనగా-

నా క్లయింట్ తెలియచేయునది ఏమనగా ది.27-02-2025న పెద ఓగిరాల గ్రామములో వారికి గల భూమి కొలతల నిమిత్తం పెద ఓగిరాల గ్రామం వచ్చి, కొలతల అనంతరం తన వద్ద గల దస్తావేజు నెం. 659/2016 మరియు 5238/2023రు ఒరిజినల్ దస్తావేజులకు ఫోటోస్టాట్ తీయించుకొనుటకు గాను పొలం దగ్గర నుండి పెద ఓగిరాల సెంటర్కు ఉదయం సుమారు గం.11-00ల సమయంలో వెళ్లు చుండగా దారి మధ్యలో సదరు దస్తావేజులో ఎక్కడో పోయినవి. సదరు దస్తావేజుల కొరకు ఎంత వెదికిననూ దొరకలేదు. కావున పై తెల్పిన దస్తావేజు నెం. 659/2016 మరియు 5238/2023రు ఒరిజినల్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నా అడ్రస్సుకు గాని లేక పై తెల్పిన నా క్లయింటు అడ్రస్సుకు గాని అందచేయ వలసినది లేదా నా సెల్ నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాను.

ఉయ్యూరు
8.10-03-2025

ఇట్లు
సదర్ల ప్రసాదరావు న్యాయవాది
డోర్ నెం.7 - 318, ఫ్లోరా స్కూలు దగ్గర
ఉయ్యూరు-521 165 కృష్ణాజిల్లా.
సెల్ నెం.94401 83379

CHANGE OF NAME

సుబ్బలక్ష్మి పూర్ణిమ పచ్చిగోళ్ళ (Subbalakshmi Purnima Patchigolla) అనే నేను, w/o తుంపూడి అశ్వని కుమార స్వామి C/o :తుంపూడి అశ్వని కుమార స్వామి డోర్ .నెంబర్ : 7 - 88 , 4th ఫ్లోర్ ఓం లక్ష్మి నారాయణ నిలయం, ఎస్ .సి .ఆర్ సెంటర్ స్కోడా షోరూం ఎదురు వీధి, బృందావన్ అపార్ట్‌మెంట్ రోడ్, ప్రసాదంపాడు, విజయవాడ, ఎన్.టి.ఆర్ డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్ -521108 .

పైన తెలుపబడినటువంటి చిరునామాలో నివాసి అయినా నేను (Tumpudi Subbalakshmi Poornima), దీని ద్వారా నేను నా పేరును తుంపూడి. సుబ్బలక్ష్మి పూర్ణిమ (Tumpudi .Subbalakshmi Poornima)గా నాపేరులో పడినటువంటి purnima లోని "U" అనే అక్షరానికి బదులుగా "OO" అనే అక్షరాన్ని జోడించుకొనడమైనది. అక్షరం పొరపాటు లను సవరించుకొనుటకై నేను ఈ పేపర్ ప్రకటన ద్వారా మార్చానని తెలియజేస్తున్నాను .

అధికారిక రికార్డులు, గుర్తింపు మరియు భవిష్యత్ కరస్పాండెన్స్‌తో సహా అన్ని ప్రయోజనాల కోసం, నా పేరును కొత్త పేరు **Tumpudi Subbalakshmi Poornima** గా గుర్తించాలి.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలోని 11వ వార్డు నక్కల కాలువ ప్రాంతంలో సోమవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పర్యటించి డ్రైనేజ్ సమస్యలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత పాలకులు నిర్లక్ష్యంగా వదిలేసిన నక్కల కాలువ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్కూటర్‌పై వెళుతున్న రైతుని ఎదురు నుండి కార్ ఢీకొట్టడంతో ఆ రైతు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలోని అంగలూరు గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుడివాడ మచిలీపట్నం ఎంఎన్‌కె రహదారిలో అంగలూరు గ్రామ శివారు రోడ్డు పక్కగా హోండా యాక్టివా స్కూటీ మీద గుడివాడ నుండి మచిలీపట్నం వైపు ప్రయాణిస్తుండగా అంగులూరు వద్ద మచిలీపట్నం నుండి గుడివాడ వైపు వెళుతున్న కారు స్కూటీని ఢీకొట్టగా రెడ్డి.వెంకటేశ్వరరావు (45)కు తలకు, కాలు, చేతికి బలమైన గాయం కావడంతో సంఘటనా స్థలంలోనే మరణించాడు. గుడివాడ ఇందిరా కాలనీకి చెందిన వెంకటేశ్వరరావు కు పెడన మండలం చెన్నూరు గ్రామం తన స్వంత పొలం ఉండగా వ్యవసాయ పనుల నిమిత్తం స్కూటీపై ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు ఎస్సై ఎన్.వి.వి సత్యనారాయణ తెలిపారు. ఈ ఘటన పై కేసునమోదు చేసి డ్రైవర్ని అదుపులోకి తీసుకుని కేసుదర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.

ఎస్‌టిఒ, సీనియర్ అకౌంటెంట్ సస్పెన్షన్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో సబ్ ట్రెజరీ కార్యాలయంలో నిధుల దుర్వినియోగంపై వెలుగు చూసిన సంఘటనలో సబ్ ట్రెజరీ అధికారి పి ఆదిశేషు, సీనియర్ అకౌంటెంట్ టి వెంకట్ రెడ్డిలను సస్పెండ్ చేస్తూ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇటీవల రూ కోటి 70 లక్షల నిధులు దుర్వినియోగంపై అధికారులు విచారణ జరపగా సీనియర్ అకౌంటెంట్ వెంకట్ రెడ్డి పేజ్-1, పేజ్-2 గ్యాప్ లు ఉపయోగించుకొని ఈ అవినీతికి పాల్పడ్డట్టు అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన రూ కోటి 50 లక్షలు వెంకట్రెడ్డి తన బంధువుల ఖాతాల్లోకి జమ చేయగా అందులో రూ 27 లక్షలు టీ కళ్యాణి ఖాతాలో జామపడ్డాయి. దీనిని అధికారులు గుర్తించారు. ఇది 2023 ఏడో నెల నుండి 9వ నెల మధ్యలో జరిగినట్లు విచారణలో తెలిసిందన్నారు. ఈ మేరకు వెంకటరెడ్డిపై డిడి రవికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీనితో అధికారులను ట్రెజరీ శాఖ సస్పెండ్ చేసింది. అవనిగడ్డ సబ్ ట్రెజరీ కార్యాలయం ఇన్చార్జిగా గతంలో పనిచేసిన రమేష్ కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - అడవిరావులపాడు

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 10.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, అడవిరావులపాడు గ్రామ పంచాయతీ సంబంధించి ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది. 14-3-2025వ తేదీ ఉదయం గం. 11.00 నుండి మద్యాహ్నం గం. 1.00ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు సాయంత్రం గం. 3.00 ని. లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట లేక తిరస్క రించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

కాలపరిమితి ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	వీధి లైట్ల నిర్వహణ .. ఒకరు	రూ. 1000/-
2.	పారిశుద్ధ్య పనుల నిర్వహణ.. ఒకరు	రూ. 1000/-

గమనిక: 1.గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును. 3.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపబడును.

సూరా వెంకట నరసమ్మ
సర్పంచ్, అడవిరావులపాడు,

అంబటి . సురేష్ బాబు,
పంచాయతీ కార్యదర్శి, అడవిరావులపాడు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - మునగచర్ల

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 10.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, మునగచర్ల గ్రామ పంచాయతీ సంబంధించి ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది. 14-3-2025వ తేదీ ఉదయం గం. 12.00 నుండి మద్యాహ్నం గం. 1.00ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు సాయంత్రం గం. 3.30 ని. లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట లేక తిరస్క రించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొన వచ్చును.

కాలపరిమితి ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	వీధి లైట్ల నిర్వహణ .. ఒకరు	రూ. 1000/-
2.	పారిశుద్ధ్య పనుల నిర్వహణ.. ఒకరు	రూ. 1000/-

గమనిక: 1.గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును. 3.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపబడును.

పొంగులూరి నరసింహయ్య,
సర్పంచ్, మునగచర్ల

తొగటి మురళీకృష్ణ
పంచాయతీ కార్యదర్శి, మునగచర్ల

ప్రజాచైతన్య యాత్రలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజా చైతన్యయాత్ర దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక 23వ డివిజన్ సూర్యారావుపేట ప్రాంతంలో సిపిఎం ప్రజాచైతన్య యాత్ర కార్యక్రమం సోమవారం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ భారాలు, ధరలు, డ్రెయినేజీ, శానిటేషన్, పెన్షన్లు, కుక్కల బెడద తదితర పలు సమస్యలను స్థానిక ప్రజలు నాయకుల దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు వై సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి ఆందోళన చేయడానికి ప్రజాచైతన్యయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ఎనిమిది మాసాల వ్యవధిలోనే విఫలమయిందని అన్నారు. తాము చేపట్టిన కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ మద్దతునిచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

రామలింగేశ్వర నగర్ 15వ డివిజన్‌లో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర పర్యటించింది. సిపిఎం తూర్పు సిటీ నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ మాట్లాడుతూ రామలింగేశ్వర నగర్ పుట్టరోడ్డు ప్రాంతంలో గత 20 సంవత్సరాల నుంచి మురుగునీటి శుద్ధి కర్మాగారం (ట్రీట్మెంట్ ప్లాంట్) నడుస్తుందని ఈ ప్లాంట్ ద్వారా విసర్జతమవుతున్న దుర్గంధం ద్వారా వాయు కాలుష్యం వెలువడుతుందని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని మురుగునీరు శుద్ధి కర్మాగార సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో నగర కమిటీ సభ్యులు ఎన్.నాగేశ్వరరావు, స్థానిక నాయకులు జి.కె.ప్రసాదు,నాగబాబు గణేష్, రుబిన్ తదితర ప్రజలు పాల్గొన్నారు

రామలింగేశ్వర నగర్‌లో

ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం

ప్రజాశక్తి - మైలవరం : రైతులు అధిక ఆదాయం ఇచ్చే పంటల వైపు మొగ్గు చూపాలని ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు అన్నారు. నియోజకవర్గంలోని మైలవరం, జి కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లోని పలు గ్రామాల్లో మల్లె, మామిడి, టమాటవివిధ ఉద్యాన పంటలను క్షేత్ర పరిశీలన చేసి సాగు అనుభవాలు, దిగుబడి, ఆదాయం మార్కెటింగ్ సమస్యలు తదితర అంశాలపై సోమవారం రైతులకు పలు సూచనలు చేశారు.

నారీ రత్న పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశ ప్రగతిలో మహిళల పాత్ర ప్రధానమైనదని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని శ్రీ శ్రీ కళావేదిక సి.ఈ.ఓ కత్తిమండ ప్రతాప్ అన్నారు .అంతర్జాతీయ సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ లోని ఆశిష్ స్టూడియోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక , తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వందమంది మహిళలను నారీ రత్న ఉమెన్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కత్తిమండ ప్రతాప్ మాట్లాడారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా విజయవాడ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ లతా కుమారి మాట్లాడుతూ మహిళలు సోషల్ మీడియా నేరస్తులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జనసేన నాయకులు రజని, సదాశివ, పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్ పర్సన్ వి.వరలక్ష్మి, శ్యామలారాణి, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి , జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీభూషణం, మహిళా అధ్యక్షురాలు చిట్టె లలిత, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - తిరువూరు : మల్లెల గ్రామంలోని నన్నక నరేంద్ర ధనలక్ష్మి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. 34వ కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న మొవ్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఎంపిక జరిగింది.

12న 'బ్లిట్జ్ క్రీక్' సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో మార్చి 12వ తేదీ బ్లిట్జ్ క్రీక్ 2025 పేరుతో ఒకరోజు రాష్ట్రస్థాయి అంతర్ కళాశాలల సాంకేతిక, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమ వివరాలు వెల్లడి చేయడానికి సోమవారం కళాశాలలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అసోసియేషన్ ద్వారా 2006వ సంవత్సరం నుండి నిరంతరాయంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నిర్వహణ నైపుణ్యం, సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించేందుకు ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు మాట్లాడుతూ 'బ్లిట్జ్ క్రీగ్' అనే జర్మన్ భాషా పదానికి మెరుపు దాడి అనే అర్థమని కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు తమ సాంకేతిక, సాంస్కృతిక నైపుణ్యాలతో ఇతరులతో పోటీ పడటానికి ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త కంప్యూటర్ సైన్స్ ఉప విభాగాధిపతి కోనేరు సుధీర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా సాంకేతిక పత్ర సమర్పణ, పోస్టర్ ప్రజెంటేషన్, కంప్యూటర్ క్విజ్, కోడింగ్ అండ్ డీకోడింగ్, స్పాట్ ఫొటోగ్రఫీ, మిస్టర్ అండ్ మిస్ బ్లిట్జ్ క్రీగ్, షార్ట్ ఫిల్మ్, నిధి అన్వేషణ, టెక్నికల్ సమస్యాపూరణం వంటి పది అంశాల్లో వివిధ కళాశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మధ్యంతర, లఘు పరిశ్రమల మంత్రిత్వ శాఖలో అదనపు వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ రవి గుజ్జుల విచ్చేస్తున్నట్లు కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రవికిరణ్ తెలిపారు. పోటీల అనంతరం సాయంత్రం జరిగే ముగింపు సభలో తమ కళాశాల విద్యార్థులు అందరినీ ఆకట్టుకునేలా ఫ్యాషన్ షో, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందని కన్వీనర్ తెలిపారు. గోడ పత్రికను పోటీల నిర్వాహక వర్గం విడుదల చేశారు.

సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రపంచంలో రవాణా వ్యయం జిడిపిలో 8 శాతమే ఉండగా మనదేశంలో 14 శాతం ఉండటం వల్ల ఎగుమతుల పరంగా పోటీపడలేని స్థితి నెలకొందని ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అన్నారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ (విజయవాడ) వారి డ్రైవింగ్ స్కూలు 1080వ బ్యాచ్ హెవీ వెహికల్ శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సోమవారం అంపాపురంలోని మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటరులో ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. రక్తదానం చేసిన ట్రెయినీలకు కూడా ఆయన ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా అధ్యక్షత వహించారు. రహదారి భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఉపాధ్యక్షులు కె.వి.ఎస్.చలపతిరావు, కార్యదర్శి రావి శరత్ బాబు, కోశాధికారి పొట్లూరి చంద్రశేఖరరావు, లారీ ఓనర్స్ కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షులు కోనేరు జగదీశ్వరరావు, కార్యదర్శి పి.వి.శివరామప్రసాద్, డైరెక్టర్ వీరపనేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మామిడి తోటలు పరిశీలన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని రెడ్డికుంట గ్రామం లో ని రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్, ఉద్యానవన శాఖ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి తామర పురుగులు తేనే మంచు పురుగుల వల్ల కలిగిన నష్టాన్ని పరిశీలించారు. ఉద్యాన శాఖ మీకు అందుబాటులో ఉంటుందని సంచాలకులు తెలిపారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఇప్పటికి 13 నుండి 15 సార్లు మందులు కొట్టామని కానీ పూతలు ఫలాలు ఆశాజనకంగా లేదు పండ్ల కవర్లు, ప్లాస్టిక్ ట్రేలు రైతు ప్రకారం సబ్సిడీ ఇవ్వాలని అలాగే సబ్సిడీలో ఉద్యాన ఉత్పతుల సేకరణ కేంద్రాలు సబ్సిడీలు పెంచాలని అడిగారు. అన్నింటి కన్నా ముందుకవర్స్ నవంబరు డిసెంబరులోనే సబ్సిడీలో ఇవ్వాలి అని ఇప్పటి వరకు ఆగితే మా దగ్గర పండ్లు ఏప్రిల్‌కు పూర్తి అయిపోతాయాని నీలం పసుపు జిగురు అటలు సబ్సిడీలో 3 లేదా 4 సంవత్సరాలు ఇవ్వాలని అలా ఇస్తేనే ఈ తామర పురుగును నివారించొచ్చని చెప్పారు. అన్నింటినీ ఇవ్వడానికి ఒప్పుకున్నారు. కాని రైతులు అందరూ ఉపయోగించు కోవాలని సూచించారు. జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీకుమార్ మట్లాడుతూ మామిడికి మంచి భవిష్యత్తు ఉందాని మంచి నాణ్యత గల పండ్లను ఎగుమతి చేయడానికి గానూ ఫ్రూట్ బ్యాగులు వల్ల మంచి నాణ్యత గల పండ్లును ఉత్పత్తి చెయ్యవచ్చని దీనికి మార్కెట్‌లో మామూలు ధరల కన్న 2 రెట్లు ఎక్కువ ఆదాయం పొందవచ్చన్నారు.

సర్వేల భారం తగ్గించాలి

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్రప్రభుత్వం క్షేత్రస్థాయి ఉద్యోగులపై సర్వేల పేరుతో తీవ్ర పనిభారం మోపుతోందని, సచివాలయ సిబ్బందికి సర్వేల భారం తగ్గించాలని కోరుతూ ఎండిఓ రవికుమార్‌కు సచివాలయ కార్యదర్శులు వినతిపత్రం సమర్పించారు. సచివాలయాలు, పంచాయతీల్లో పనిచేసే కార్యదర్శులు గ్రూప్-1, గ్రూప్-2 తదితర ఉద్యోగాల పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిమిత్తం సెలవుపై వెళ్లడంతో ఉన్న ఉద్యోగులపై అదనపు భారం పడుతోందని, ఉదయం 6 గంటలకు యాప్స్ తెరచి హాజరు నమోదుచేయడంతో పాటు నిర్ణీత లక్ష్యం చేరుకునే వరకు సమయంతో పనిలే కుండా పనిచేస్తూనే ఉండాలని అధికారుల ఆదే శాలు స్పష్టంగా ఉన్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. రోజువారీ విధులలో పాల్గొనడం, సోమవారం పీజీఆర్ఎస్‌కు హాజరవడం, ఉన్నతాధికారుల జూమ్ కాన్ఫరెన్సులు, ఫోన్ కాన్ఫరెన్సులతో క్షణం తీరిక లేకుండాపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్‌లకు సాంకేతిక లోపంతో ఓటీపీలు కాకపోవడం, సమాచారం నిక్షిప్తం కాకపోవడం, సర్వేకు వెళ్ళిన ఇంటిలో కుటుంబసభ్యులు సమాధానం చెప్పడానికి నిరాకరించడం వంటి పలు సమస్యలు వీరిని వెంటాడుతున్నాయని, మండల కేంద్రానికి 30, 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు సర్వేకు వెళ్లిన సమయంలో అధికారుల సమీక్షలు, సమావేశాలకు పిలవడంతో దూరాభారమైనా పరుగులు పెట్టి రావాల్సి వస్తోందని పేర్కొ న్నారు. ఉన్నతాధికారులు స్పందించి సచివాలయ సిబ్బందికి పనిభారం తగ్గించాలని కోరారు.

యాత్రికులకు అసౌకర్యం కలిగించొద్దు : ఆర్‌డిఒ మాధురి

ప్రజాశక్తి - గంపలగూడెం : శ్రీ స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చిపోవు యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగనీయకూడదని తిరువూరు ఆర్డీవో మాధురి ఆదేశించారు. ఈనెల 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరుగునున్న నెమలి శ్రీ వేణుగోపాల స్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను మాధురి సోమవారం సాయంత్రం పరిశీలించారు. వాహనాలను నిలుపుదల చేసేందుకు అవసరమైన ప్రాంగణాన్ని సంసిద్ధం చేయాలన్నారు. ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య చర్యలు పూర్తిస్థాయిలో నిర్వహించాలని, కళ్యాణం రోజున అధిక సంఖ్యలో యాత్రికులు వస్తారని, అందుకు బందోబస్తు పటిష్టం చేయాలని తిరువూరు సిఐ గిరిబాబును ఆదేశించారు. ఉత్సవాల అన్ని ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సామాజిక వికాసానికి తోడ్పడాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నూతన సాంకేతిక పరిజ్ఞానం సామాజిక వికాసానికి ఉపకరించాలని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో 'డిజైన్ థింకింగ్ అండ్ ఇన్నోవేషన్' అంశంపై వారం రోజుల పాటు జరిగిన వర్క్‌షాప్ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలతో ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం జరిగిన ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాలకు సంబంధించిన సాంకేతిక విజ్ఞానాన్ని తెలుసుకోవాలన్నారు.

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు గొల్లపూడి టిడిపి కార్యాలయంలో మైలవరం శాసన సభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కు అసోసియేషన్ నాయకులు సోమవారం వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్‌లో 2006 నుంచి సుమారు 19 సంవత్సరాలుగా వర్క్ఇన్ స్పెక్టర్లుగా, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా, మండల ఇన్‌ఛార్జిలుగా, ఔట్ సోర్సింగ్ కార్మికులు పని చేస్తున్నారని చెప్పారు. అందరికీ ఉద్యోగ భద్రత, మినిమం టైం స్కేల్, హెచ్ఆర్ పాలసీ కల్పించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్థాపించిన హౌసింగ్ కార్పొరేషన్ అంతరించి పోకుండా హౌసింగ్ కార్పొరేషన్ ఉద్యోగులుగా గుర్తించి బాధ్యతలు అప్పగించాలని కోరారు.

యువత వ్యక్తిత్వ వికాసంపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : యువత వ్యక్తిత్వ వికాసంపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కెబిఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాస్ చెప్పారు. కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమాన్ని ఎంఎస్ఆర్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఎస్‌కెపివి హిందూ హైస్కూల్, ఎంఎస్ఆర్ స్కూల్స్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తూనికుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి జ్ఞానం సంపాదించాలని, సంపాదించిన జ్ఞానంతో ఉన్నతి సాధించాలని ఆయన సూచించారు. కెబిఎన్ కళాశాల ద్వారా వివిధ రకాల కోర్సుల్లో విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అత్యుత్తమ విద్యను అందిస్తున్నామన్నారు.

మంచినీటి బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి - తిరువూరు : మండలంలోని ఆంజనేయపురం అంగన్వాడీ కేంద్రంలో కాలిపోయిన మంచినీరు బోరు మోటార్ స్థానంలో కొత్తమోటార్ పైప్‌లైన్లు బిగించి మంచినీరు సరఫరా పునరుద్ధరించారు. గ్రామ సర్పంచ్ మామిడి కుటుంబరావు ఆధ్వర్యంలో మంచినీరు పోరుకు సబ్ మెర్సిబుల్ మోటార్ బిగించారు. పంచాయతీ కార్యదర్శి దేని నరేంద్ర చింటూ నరసింహారావు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - భవానీ పురం : అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. భవానిపురంలోని ఎన్డీయే కార్యాలయంలో ఆయన సోమవారం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కంపెనీ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) ప్రోగ్రాంలో భాగంగా కోలిండియా లిమిటెడ్ రోటరీ మిడ్‌టౌన్ వారి సహకారంతో గతంలో టైలరింగ్‌లో మహిళలకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఐదుగురు మహిళలకు సోమవారం కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం తగిన ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి పొందడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవం నాడు రాష్ట్రవ్యాప్తంగా కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు.

'ప్రజాచైతన్య యాత్ర'లో సమస్యల వెల్లువ

గన్నవరం మండలం చనుపల్లివారిగూడెంలో సమస్యలు వింటున్న సిపిఎం బృందం

చల్లపల్లి మండలంలో సమస్యలు వింటున్న బృందం

మొవ్వ మండలంలో సమస్యలు తెలుపుతున్న స్థానికులు

ఉయ్యూరు మండలంలో...

ప్రజాశక్తి-గన్నవరం : ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చనుపల్లివారి గూడెంలో సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పలు రహదారులు అభివద్ధికి నోచుకోలేదని, పేదలకు పక్కా ఇల్లు మంజూరు చేయలేదని, మంచినీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని మహిళలు చెప్పారు. భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పనులు చేయడానికి కార్మికులకు ఎక్కువ పని దినాలు చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బెజవాడ తాత అబ్బాయి, సిఐటియు నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలి : సిపిఎం

ప్రజాశక్తి-చల్లపల్లి : గురుకుల పాఠశాల సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు డిమాండ్ చేశారు. చైతన్య యాత్రలో భాగంగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక నారాయణ రావు నగర్ గురుకుల పాఠశాల సమీపంలో సోమవారం పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో తొలిసారిగా ఏర్పడిన ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు లేక ఆ ప్రాంతవాసులు ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు బృందానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, బళ్లా వెంకటేశ్వరరావు, నాయకులు నంద్యాల ప్రభు,కలపాల దావీదు, అన్నం శెట్టి లక్ష్మి, ఫేక్ మస్తానీ,అబీ బున్నిసా, సరోజిని పాల్గొన్నారు.

ఇళ్లు నిర్మాణం చేపట్టాలి : సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-చల్లపల్లి. (మొవ్వ) : అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన వెంటనే ఉచితంగా గహాలు నిర్మించి ఇవ్వాలని మొవ్వ మండల సిపిఎం కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చైతన్య యాత్రలో భాగంగా మొవ్వ మండల పరిధిలోని కోసూరు గ్రామ పంచాయతి పరిధి లోని దళిత, గిరిజన, బిసి వాడలలో సోమవారం సిపిఎం బందం పర్యటించారు. ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, కొడాలి శ్రీనివాసరావు, గ్రామస్తులు కాటూరి ఏసు బాబు, కొడాలి సుధీర్ బాబు, కొడాలి ఏభు, భోగెం కోటమ్మ, పుట్లమ్మ, ఆవల కుమారి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ళు కేటాయించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు : టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ళు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శివ నాగేంద్రం అన్నారు. సోమవారం ఉయ్యూరు పట్టణంలోనే 15వ వార్డులో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభం చేసి అనంతరం ఆయన మాట్లాడారు. టిడ్కో లబ్ధిదారుల దగ్గర గత ప్రస్తుత ప్రభుత్వాలు డబ్బులు వసూలు చేశారని నేటికీ వారికి ఇల్లు కేటాయించలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి రాజేష్, సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు మాదగాని వీరయ్య, వెంకయ్య, బి కీర్తి, ఎన్ గోపాల్ పాల్గొన్నారు.

కంకిపాడు : ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా తాడిగడప మున్సిపాలిటీలో కార్మికనగర్, రజక కాలనీలో సిపిఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా స్థానికులు బృందానికి సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎనమలూరు మండలం సిపిఎం నాయకులు పుసులూరి లక్ష్మీనారాయణ, విరసం సోమ శేఖర్, సిహెచ్ రాంబాబు, పుసులూరి సత్యనారాయణ, సిహెచ్ నాగ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

కేవీలో ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ మచిలీపట్నంలో ఒకటవ తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అర్హత గల వారు ఈనెల ఏడవ తేదీ నుంచి కెవిఎస్ వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 21వ తేదీ ఆఖరు అని ఈ విషయాన్ని గమనించి విద్యార్థులు తల్లిదండ్రులు ఆన్లైన్లో దరఖాస్తులను చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ కార్యాలయం పనివేళల్లో సంప్రదించాలన్నారు.

అరుణకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు నుండి మాస్టర్స్ అథ్లెట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నేషనల్ లెవెల్లో బెంగళూరులో నిర్వహించిన 4-400 మీటర్స్ రన్నింగ్లో మొట్టమొదటి స్థానంలో నిలచి గోల్డ్ మెడల్ను, 4ఐ100 మీటర్స్ నందు సిల్వర్ మెడల్ ను కైవసం చేసుకుని ఆంధ్రప్రదేశ్ కష్ణాజిల్లా పేరును జాతీయస్థాయిలో మార్మోగేలా చేసిన మత్తి అరుణ కి పాఠశాల విద్యా కుటుంబం సోమవారం ఘనంగా స్వాగతం పలికింది. విద్యార్థినీ విద్యార్థులకు ఒక చక్కని ఇన్స్పిరేషన్ గా నిలిచిన అరుణ ని విద్యార్థులు, పాఠశాల విద్యా కుటుంబం అందరూ ఊరందరికీ తెలిసేలా ఘనంగా ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకాకుండా అరుణ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ వారి నిర్వ హించు ఇంటర్నేషనల్ గేమ్స్ ఇండోనేషియాలో జరిగే పోటీలకు ఎంపికైనందున ప్రధానోపాధ్యాయులు, డివైఈఓ, విద్యావేత్తలు అరుణకు అభినందనలు తెలిపారు.

ప్యాకింగ్ కవర్లు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానానికి మచిలీపట్నం సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో 20 వేల ప్యాకింగ్ కవర్స్ను సోమవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆకుల కొండలరావు కు అందజేశారు. లడ్డు పులిహోర ప్రసాదం 4ఐ6 చిన్న సైజు 10వేలు, 10ఐ14 సైజ్ ప్రసాదం పెద్ద క్యారీ బ్యాగ్స్ కవర్లు ప్రత్యేకంగా తయారు చేయించి అమ్మవారి దేవస్థానకు వితరణ చేశారు. ఉచితంగా కవర్స్ ను అందించిన సి.ఎం.ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి, ఎండి మావూరి వెంకటరమణ, సిబ్బందికి ఆలయ తరపున ఈవో కొండలరావు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి ఉయ్యూరు : ఉయ్యూరు బార్ అసోసియేషన్ ప్రాక్టీసింగ్ అడ్వకేట్స్ నూతన కార్యవర్గం 2025-2026 సంవత్సరానికి గాను ఆదివారం జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా సదర్ల ప్రసాదరావు, బెల్లపు సురేష్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా పసుపులేటి సత్యవతి, ఉపాధ్యక్షులుగా దోనేపూడి చంద్ర ప్రతాప్ కుమార్, సహాయ కార్యదర్శిగా గుండా బత్తిన నాగ హరీష్, లైబ్రరీ సెక్రటరీగా మహమ్మద్ అలీ నియమితులయ్యారు. సీనియర్ న్యాయవాదులు పి రాంబాబు టి చంటిబాబు కె నాగేశ్వరరావు ఎన్ సుదర్శన్ రావు వి శివప్రసాద్ సహకారంతో నూతన కమిటీ ఏర్పడింది. ఎన్నికల అధికారిగా అలీమ్ భేగ్ వ్యవహరించారు.

117 మంది పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉమ్మడి కృష్ణా జిల్లాలో పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-5 గా పనిచేయుచున్న 79 మంది పంచాయతీ కార్యదర్శులకు గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించినట్లు జిల్లా పంచాయతీ అధికారి జె అరుణ తెలిపారు. ఆదేవిధంగా 19 మంది పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-4 లకు, 19 మంది గ్రామ పంచాయతీలలో జూనియర్ అసిస్టెంట్లకు అనగా మొత్తం 38 మందికి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-3గా పదోన్నతులు కల్పించామన్నారు. మొత్తం 117 మంది కి ప్రమోషన్లు కల్పించామన్నారు.

విద్యార్థుల అభినందిస్తున్న హెచ్ఎం మాధవీలత

'శ్రీ మల్లికార్జున' విద్యార్థులకు సైన్స్ అవార్డులు

ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి, బాల సైంటిస్టులను ప్రోత్సహించడానికి కృషి చేస్తున్నట్లు శ్రీ మల్లికార్జున హైస్కూల్ హెచ్ఎం మాధవీలత తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్స్పైర్ అవార్డులు పొందిన పాలే తేజ (10 వ తరగతి), జే. పావని - (9వ తరగతి)లకు అభినందన కార్యక్రమం సోమవారం స్కూల్లో జరిగింది. ఆమె మాట్లాడుతూ అవార్డులు పొందిన విద్యార్థులు ఒక్కొక్కరికి రూ. 10,000లు నగదు బహుమతిని పొందారన్నారు. వీరి ప్రాజెక్టులు జిల్లాస్థాయిలో ప్రదర్శించారని చెప్పారు. విద్యార్థులను ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు .

భూ రికార్డులను సరి చేయడానికే రీ సర్వే : తహశీల్దార్

ప్రజాశక్తి-గన్నవరం : భూ రికార్డుల్లో దొర్లిన తప్పులను సరి చేసేందుకు రీ సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించినట్లు తహసిల్దార్ కే. వెంకట శివయ్య తెలిపారు. గన్నవరం రోటరీ ఆడిటోరియంలో సోమవారం కేసరపల్లి శివారు వెంకట నరసింహ పురం లో జరిగిన రీ సర్వేకు సంబంధించి రైతులతో సమావేశం నిర్వహించారు. శివయ్య మాట్లాడుతూ.. భూ రికార్డుల్లో ఉన్న కొలతలు, భూమి పైన ఉన్న కొలతలు సక్రమంగా ఉన్నయా, ఏమైనా తప్పులు ఉన్నాయా అన్న వివరాలను రీ సర్వే ద్వారా పరిశీలించి గుర్తిస్తామన్నారు. సదరు వివరాలను సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని, ఏదైనా సమస్యలు ఉంటే రైతుల నుంచి వివరాలు తీసుకుని మళ్లీ వాటిని సరి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రీ సర్వే విషయంలో రైతులు ఎటువంటి అపోహలకు గురవలసిన అవసరం లేదని, భూముల వాస్తవ వివరాలను ఈ సర్వే ద్వారా సేకరించి రైతులకు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రెవెన్యూ రికార్డుల్లో కూడా వాస్తవ వివరాలను, కొలతలను నమోదు చేస్తారన్నారు. అనంతరం పలువురు రైతులు చెప్పిన వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. ఐఎస్ఓ లీలా ప్రసాద్,డీటీ చిట్టి బాబు, ఎంఎస్ మధవరావు, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ బందరును సాకారం చేస్తాం : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అభివద్ధిని గాలికి వదిలేసి, జేబులు నింపుకున్న వారు ప్రజల్లో అపోహలు సృష్టించాలనుకోవడం దుర్మార్గమని మచిలీపట్నం తెలుగు దేశం పార్టీ నేతలు మండిపడ్డారు. మచిలీ పట్నంలో జరుగుతున్న డ్రైనేజీల ఆధునికీకరణ పనులపై వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టారు. సోమవారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో పలువురు టిడిపి కార్పొరేటర్లు, పార్టీ పట్టణ నాయకులు మాట్లాడుతూ రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలు తొలగించడం ద్వారా మురుగు నీటి సమస్య నుండి మచిలీపట్నానికి విముక్తి కల్పించే ప్రణాళికలు రచిస్తున్నాం అన్నారు. బందరులో మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్న కొల్లు రవీంద్రపై దుష్ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలపై ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర భావిస్తుంటే.. వైసీపీ నేతల ఆరోపణలు సరికాదని అన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ లు దేవరపల్లి అనిత,దింటకుర్తి సుధాకర్, పార్టీ టౌన్ అధ్యక్షులు ఇలియాస్ బాషా,వెంకన్న, పల్లపాటి సుబ్రహ్మణ్యం,లు ఉన్నారు.

లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, ప్రైవేట్ కార్యాలయాల్లో చట్ట ప్రకారం శ్రామిక మహిళా లైంగిక వేధింపుల నిరోధక కమిటీ లు ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రామిక మహిళా కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కాలంలో అన్ని ప్రాంతాల్లో మహిళలు అధికంగా విధులు నిర్వహిస్తున్నారని కానీ లైంగిక వేధింపుల నిరోధక కమిటీ లు లేక పోవడంతో మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి అన్ని ప్రభుత్వ,ప్రైవేట్, కార్యాలయాల్లోలైంగిక వేధింపుల నిరోధక కమిటీ లు ఏర్పాటు చేసి, కమిటీ సభ్యుల పేర్లు నోటీస్ బోర్డులో ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో శ్రామిక మహిళా కష్ణా జిల్లా కన్వీనర్ పి ధనశ్రీ, సభ్యురాలు చాందినీ,సి ఐ టి యు,నాయకులు, బి.సుబ్రహ్మణ్యం,సి హెచ్,జయరావులు ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు యమ్ . వెంకటేశ్వర ప్రసాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా సోమవారం తిరిగి విధుల్లో చేరారు. గత 3 నెలలు ఆర్జిత సెలవులో వెళ్లిన వారు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఇప్పటివరకు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించిన ఎస్ వి మోహన్ రావు నుండి వారు పదవి బాధ్యతలు స్వీకరించారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : యుటిఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మహిళా దినోత్సవ వేడుకలు వివిధ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలో పని చేస్తున్న సీనియర్ ఉపాధ్యాయినులను ఈ సందర్భంగా సన్మానించారు. మెరీనా రాణి, వెంకాయమ్మ, షారోన్, బుజ్జిలు, సత్యవాణి, బి.వి.ఎస్.నాగలక్ష్మి, శైల శ్రీ, ప్రగతి, నాగలక్ష్మి, సంజీవరాణి, ఫాతిమా బీ వారి వారి పాఠశాలల్లో ప్రత్యేకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.భవాని, రెడ్డిగూడెం మండల ప్రధాన కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు డి.ప్రకాష్, సహాధ్యక్షురాలు డి.విజయలక్ష్మి, కార్యదర్శి కె.విజయ్ బాబు, అర్జున్ రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భవిత స్కూల్లో బేబీ గీతికారాం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల ప్రత్యేక పాఠశాల భవిత స్కూల్‌లో సోమవారం పాఠశాల విద్యార్థిని గోనుగుంట్ల గీతికారాం 12వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. జగ్గయ్యపేట ఎస్సై-1 జి రాజు, లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఆర్.ఎస్ శ్రీనివాస్, జిల్లా వాసవి సేవా సమితి అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు, రాష్ట్ర వాసవి సేవా సమితి నాయకులు కాకరపర్తి సోమేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. వారి సమక్షంలో గీతికారం తాతయ్య వెంకటేశ్వరరావు, తండ్రి ధనుంజయ్, తల్లి రాధిక ఇతరులు కేక్ కట్ చేసి పిల్లలకు పంపిణీ చేశారు. భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, బేబీ రితిక, ఉపాధ్యాయులు జానకి, ఉదయలక్ష్మి ఫిజియోథెరపీ డాక్టర్ ఎస్.సందీప్, పాల్గొన్నారు.

ఇ- పంట నమోదు జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో రబీ 2024-25 సంవత్సరానికి సంబంధించి ఇ-పంట నమోదు జాబితాను సామాజిక తనిఖీ కొరకు సోమవారం గ్రామంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడిఏ భవాని మాట్లాడుతూ జగ్గయ్యపేట సబ్ డివిజన్ పరిధిలోని రైతులందరూ తమ గ్రామంలో రైతు సేవా కేంద్రాల్లో ఇ పంట నమోదు జాబితాను పరిశీలించుకుని పంట పేరు, విస్తీర్ణం, పంట రకం, నీటి సాదుపాయం, విత్తన తేదీ మొదలగు అంశాలను పరిశీలించుకొని ఏవైనా తప్పులు ఉంటే రైతు సేవ కేంద్రాల్లో రాతపూర్వకంగా అర్జీ పెట్టుకొని సరి చేయించుకోవాలని తెలిపారు. తుది జాబితా ఈనెల 22వ తేదీ ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రైతు విశిష్ట సంఖ్య నమోదుకు సంబంధించి జగ్గయ్యపేట సబ్ డివిజన్‌లో మొత్తం 29,482 రైతులకు ఇప్పటికే 20,860 (70శాతం) మంది రైతులను నమోదు చేసినట్టు ఇంకా ఎవరైనా రైతులు తమ పేరు నమోదు చేయించుకోని వారు తమ ఆధార్ కార్డ్, పొలం పాస్ బుక్ జిరాక్స్, మొబైల్ ఫోన్ తీసుకొని ఆర్ఎస్‌కెలో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త సేకరణ బండ్లు ప్రారంభం

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం విస్సన్నపేట గ్రామపంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహణలో భాగంగా చెత్త సేకరణకు సంబంధించిన తోపుడు బండ్లు స్థానిక గ్రామ పంచాయతీకి 10 బండ్లు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త ఇంటింటికి సేకరించటం అనే కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నూతనంగా కొనుగోలు చేసిన తోపుడు బండ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజా ప్రతినిధులు ఇఓఆర్‌డి హరికృష్ణ కుమార్ ఎంపిపి పిల్లి మేర్సీ వనజాక్షి, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు, ఇతర మండల స్థాయి అధికారులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో వివిధ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు పని భారంతో పలు ఇబ్బందులు గురవుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాల కోసం సర్వేలు ఒక సర్వే తర్వాత ఒక సర్వే నిర్వహించడం తల కష్టంగా ఉందని పనిభారంతో సెలవు సమయంలో కూడా కుటుంబాలతో గడపలేక ప్రభుత్వం ఎప్పటికప్పుడు కార్యదర్శులు పని భారాన్ని పెంచుతూ అధికారుల ఆదేశాలు తూచా తప్పకుండా పాటించాలని పై అధికారులు ఒత్తిడి వల్ల ఇబ్బందులు గురవుతున్నారు తక్షణమే వెంటనే పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలని సోమవారం మండల ప్రజా పరిషత్ ఇన్చార్జి ఎండిఓ నాగరాజ్ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులకు నాయకులు రామారావు రాణి సాంబశివరావు మిర్జావలి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

సిపిఎం సానుభూతిపరుడు రహీం మృతి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్లకు చెందిన సిపిఎం సానుభూతిపరుడు షేక్ రహీం (51) అనారోగ్యంతో మృతి చెందాడు. కొద్ది రోజుల క్రితం కిడ్నీలకు సంబంధించి అనారోగ్యానికి గురికావటంతో చికిత్స నిమిత్తం అతన్ని విజయవాడలో ఆసుపత్రికి తరలించారు. శస్త్ర చికిత్స కూడా జరిగింది. ఇంతలోనే గుండెపోటు రావటంతో విజయవాడ ఆసుపత్రిలో సోమవారం మృతి చెందాడు. రహీంకు భార్య, ఇద్దరు కుమార్తెలున్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం జరిగింది. రహీం తండ్రి షేక్ మైసూర్ సిపిఎం ఆవిర్భావం నుండి క్రియాశీలక సభ్యుడు. కంచికచర్లలో ట్రేడ్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు. మైసూర్ తను సిపిఎం క్రియాశీలక నాయకుడుగా ఉండేవారు. కుటుంబమంతా సిపిఎం సానుభూతిపరులే. మొసూర్ 10 ఏళ్ల క్రితం చనిపోయేంత వరకు పార్టీ జెండాతోనే ఉన్నారు. కంచికచర్ల ప్రజాశక్తి దినపత్రిక నడపటమే కాకుండా 60 ఏళ్ల వయసులో కూడా పత్రిక ఇంటింటికి పంపిణీ చేసేవారు. మైసూర్ చిన్న కుమారుడైన రహీం పార్టీ పట్ల సానుభూతి పరుడుగా ఉన్నాడు. రహీం మృతి పట్ల ఎంబివికె బాధ్యులు బిఆర్.తులసీరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సంతాపం తెలిపారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి

విజయవాడ : కార్యక్రమం కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మాచవరం పూలే- అంబేద్కర్ ట్యూషన్ పాయింటు భవన్‌లో జరిగింది. ప్రాంతంలో మహిళలు స్థానిక పెద్దలు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అండమాల్యాద్రి, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండిమెడ క్రాంతి కుమార్ హాజరయ్యారు.సావిత్రిబాయి పూలే యొక్క జీవిత విశేషాలు గురించి హాజరైన ప్రజలకు వివరించారు. సమావేశానికి కెవిపిఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శిజి నటరాజు అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి స్థానిక మహిళలు పూలమాల వేసినివాళ్ళులు అర్పించారు. మాల్యాద్రి మాట్లాడుతూ గత వంద సంవత్సరాల క్రితం భారతదేశంలో గ్రామీణ ప్రాంతాలలోనూ,పట్టణ ప్రాంతంలోనూ చదువుకునే అవకాశాలు లేవన్నారు. సమాజం అభివద్ధి అవ్వాలంటే మహిళలు విద్యను పొందితేనే సమాజంలో అసమానతలు, మూడాచారాలు, తొలుగు తాయని అన్నారు. కార్యక్రమంలో బత్తుల నాగేశ్వరరావు, కొనసం కోటేశ్వరరావు, జువ్వావెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భవిష్యత్తులో అవకాశం : నెట్టెంకు పల్లా హామీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విజయవాడ పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురాంకు ఎమ్మెల్సీ సీటు వస్తుందని ఆశించారు. కానీ టిడిపి అధిష్ఠానం సామాజిక సమీకరణల నేపథ్యంలో నెట్టెం రఘురాంకు ఎమ్మెల్సీ ఇవ్వలేదు. దీంతో ఆదివారం రాత్రి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నెట్టెం రఘురాంకు ఫోన్ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాలకు నెట్టెం రఘురాం పేరును అధిష్ఠానం పరిశీలించింది. జిల్లాలోని పలు నియోజకవర్గాల నాయకులు నెట్టెంకు ఎమ్మెల్సీ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరారు. పార్టీ అధికారంలో లేని సమయంలో విజయవాడ పార్లమెంట్ పగ్గాలు చేపట్టి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ సాధించటంలో కృషి చేశారు. తాజాగా కృష్ణ- గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నెట్టెంకు గట్టి హామీ కూడా ఇచ్చారు.

పలు సమస్యలపై పిఆర్‌టియు ఫిర్యాదు

ప్రజాశక్తి - గంపలగూడెం : మండల వ్యాప్తంగా ఉన్న పీఆర్టీయూ సంఘ ప్రతినిధుల సమస్యల విషయమై స్థానిక ఎంఈఓ టివిడివిల్ నరసింహారావు కు వినతిపత్రం సమర్పించినట్లు అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రంగనాథ్, జిడుగు రమేష్ లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఎస్సార్ లను అప్డేట్ చేయాలని, అప్రజా స్వామికంగా నిర్వహించిన ఇంటర్ ఇన్విజిలేషన్ తీరు ఉత్పన్నం కాకుండా చూడాలని, గత సెలవుల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొన్న ఉపాధ్యాయుల సెలవులను ఎస్ ఆర్ లో నమోదు చేయాలని, మండల పరిధిలో పనిచేస్తున్న సింగిల్ టీచర్స్ సెలవుల విషయమై ఇబ్బంది కలగకుండా చూడాలని, ఉపాధ్యాయ సంఘాలతో ప్రతి మూడు నెలలకు ఒకసారి కో-ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించాలని, తదితర సమస్యలను ఆ వినతి పత్రంలో ఉంచారు. మేరుగు సురేష్, ఏ సుధాకర్ రెడ్డి, శరత్ తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

బంజర భూములను పేదలకు పంచాలి

ప్రజాశక్తి - వీరులపాడు : వీరులపాడు మండలంలోని అటవీ బంజర భూమి కుటుంబానికి ఎకరం భూమి చొప్పున ఇవ్వాలని జుజ్జూరు గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి ప్రారంభిస్తున్న టు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం రాష్ట్ర నాయకులు జెల్లి కార్ల మార్క్స్ తెలిపారు. గ్రామ సచివాల కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శనగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు అనంతరం తాసిల్దార్ షేక్ హుస్సేన్ కు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం అందజేశారు రంగాపురం గొట్టుముక్కల తిమ్మాపురం చెన్నారో పాలెం గ్రామ సమీపంలో అటవీ బంజర భూమి 600 ఎకరాలు బడా భూస్వాములు హైదరాబాద్ విజయవాడకు చెందిన పారిశ్రామిక యజమానులు పెద్ద ఎత్తున ఆక్రమించుకొని మామిడి, జామాయిల్ పామాయిల్ జామ సపోటా మొదలగు పంటలు సాగు చేసుకుని పేదలకు దక్కవలసిన దక్కకుండా అధికారంలో ఉన్న ప్రభుత్వ ప్రతినిధులతో అండతోనే దర్జాగా అనుభవిస్తున్నారు ఈ భూములు సర్వే చేసి పేదలకు పంచాలని దళితులు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కిస్తామని తహశీల్దార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-గంపలగూడెం : స్థానిక రామమోహన్ థియేటర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి కాలు విరిగి, ఎముక చీల్చికొచ్చిన సంఘటన సోమవారం జరిగింది. అనుమూలంక గ్రామానికి చెందిన బత్తుల ముత్తయ్య (55) టు వీలర్ పై గంపలగూడెం గాంధీ సెంటర్ నుండి తోటమూలకు పోతుండగా, తోట మూల నుండి వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో ఈ ఘటన జరిగినట్లు స్థానికులు చెప్పారు. ప్రాథమిక వైద్యానికై తోట తోటమూలలో ఉన్న ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది, మెరుగైన వైద్యానికి ఎన్నార్ఐ మంగళగిరి కి తరలించినట్లు వివరించారు.

స్వయం ఉపాధి రుణాలపై అవగాహన

కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్వయం ఉపాధి పథకాల ద్వారా తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ కషి చేస్తున్నారని ఎంపీ కార్యాలయ ప్రతినిధులు కాకు మల్లికార్జున రావు, డాక్టర్ విశ్వనాథం చెప్పారు. సోమవారం చిట్టినగర్ లో 48వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో తెలుగుదేశం కార్యకర్తలకు స్వయం ఉపాధి రుణాల గురించి అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సమావేశంలో మల్లికార్జునరావు, విశ్వనాథం మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ, పిఎంఈ జి పి, బీసీ కార్పొరేషన్ ల ద్వారా తెలుగుదేశం కార్యకర్తలు సొంత పరిశ్రమలను స్థాపించుకునేందుకు ఎంపీ కృషి చేస్తున్నారని చెప్పారు. 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు లోపు వయసు కలిగిన వారందరూ ఈ స్కీంకి అర్హులన్నారు. పేరాబత్తుల రమణ ద్వారా ఎంపీ కార్యాలయంలో తమ దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. టిడిపి 48వ డివిజన్ డివిజన్ అధ్యక్షులు పేరా బత్తుల రమణ మాట్లాడారు. కాగా చిరు వ్యాపారులు, టిడిపి కార్యకర్తలు స్వయం ఉపాధి రుణాలను తీసుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నగర నాయకులు పాల మాధవ్ , గణపా రాము, లింగంపల్లి మోహన్, 48వ డివిజన్ టిడిపి నాయకులు పిళ్ళా వెంకన్న, భోగవల్లి నాగబాబు పాల్గొన్నారు. సంబంధిత రుణాల అర్హతలను తెలియజేసే మినీ బుక్ లెట్ లను పంపిణీ చేశారు.

హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్తేశ్వరపురం (ముక్త్యాల) గ్రామంలో గల శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి వారి దేవస్థానంలో నందిగామ దేవదాయ శాఖ డివిజన్ తనిఖీదారు జి.పవన్ కళ్యాణ్, దేవస్థాన కార్యనిర్వహణా ధికారి కానూరి సురేష్ బాబు, దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.ఎల్.ఇందిరా దత్తు తరుపున పి.రామ్ ప్రసాద్ సమక్షంలో సోమవారం హుండీలు తెరిచి లెక్కించారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా రూ.3,41,205/-లు ఆదాయం వచ్చింది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో గ్రామస్తులు, దేవాలయ సిబ్బంది, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

కాపుసారా నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మైలవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నవోదయం 2.0 సారా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా రెడ్డిగూడెం మండలం ఓబుళాపురం గ్రామ దత్తత అధికారి అయిన హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి ఆ గ్రామ ప్రజలతో సారా నిర్మూలనపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని తొర్రగుంటపాలెం మదీనా మసీదులో ఆదివారం రాత్రి షేక్ మొహిద్దీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొని అనంతరం ముస్లిం సోదరులకు ఆహారాన్ని వడ్డించి వారితో పాటు కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

12 నుంచి తిరునాళ్ళ

ప్రజాశక్తి - వత్సవాయి : శ్రీరామ జగపతి దేవా సమేత శ్రీ వత్సవాయి అమ్మ తల్లి తిరుణాలను ఈనెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సిహెచ్ హరి దుర్గా నాగేశ్వరరావు తెలిపారు.12వ తారీకు బుధవారం రాత్రి అమ్మ వారి తీరుకల్యాణం, 13వ తేదీ దీక్షా స్వాములు ఇరుముడి సమర్పణ అమ్మవారి నీడికెక్కుట, 14వ తేదీ మధ్యాహ్నం జల బిందెలు, రాత్రికి అంక సేవ, 15వ తేదీ లగుడిపాడుచుట, రాత్రికి కప్పెర ఊరేగింపు, 16వ తేదీ పరుగురి బోనాలు, గ్రామ రాశి ప్రభ ఊరేగింపు, 17వ తేదీ ఉన్న ఊరి బోనాలు రాత్రికి దీవెన బండారు కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ తిరుణాల సందర్భంగా రోజు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు కోలాట ప్రదర్శనలు ఉంటాయని ఆలయ అధికారులు తెలిపారు.

భద్రతా వారోత్సవాలు ముగింపు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 54 వ జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా మన స్థానిక కొండపల్లి పారిశ్రామిక వాడలో వున్న హైదరాబాద్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లో వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ సభకి ముఖ్య అతిథిగా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ టి రాజు హాజరయ్యారు. టి రాజు మాట్లాడుతూ ఫ్యాక్టరీలో భద్రత చాలా ముఖ్యం అన్నారు. పని చేసేటప్పుడు భద్రతా పరికరాలు తప్పనిసరిగా వాడాలని ఆయన సూచించారు. అలాగే రోడ్డు మీద కూడా భద్రత వహించాలి అని కోరారు. యూనిట్ హెడ్ లక్ష్మీ కాంత్ మాట్లాడుతూ హెచ్ ఐల్ లిమిటెడ్ లో భద్రతా మరియు పర్యావరణ పరిరక్షణ కొరకు రూ.కోటి 40 లక్షలు వినియోగించాం అని చెప్పారు. హెచ్ ఐల్ చార్మినార్ కంపెనీలో భద్రత కి ప్రాధాన్యత ఇస్తామని ఆయన నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో ఈ హెచ్ ఎస్ మేనేజర్ అమన్ దీప్, సీనియర్ మేనేజర్ మోహన కృష్ణ, ఉద్యోగులు మరియు కార్మికులు పాల్గొన్నారు.

'మీకోసం'లో 142 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ముఖ్యమంత్రి ఉగాది రోజున పి-4 సర్వే వివరాలను ఆవిష్కరిస్తున్నారని ఆలోగా సర్వే వేగవంతం చేసి పూర్తి చేయాలని మండల స్థాయిలో అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ సూచించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కే ఆర్ ఆర్సి ఎస్డిసి శ్రీదేవి, ఆర్డిఓ స్వాతి లతో కలిసి మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 142 అర్జీలు అందినట్లు కలక్టరేట్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ కన్నమ నాయుడు, డ్వామా, డి ఆర్ డి ఏ పీడీలు శివప్రసాద్ యాదవ్, హరిహరనాథ్, పంచాయతీరాజ్ ఎస్ ఈ రమణారావు, డిఎస్ఓ పార్వతి, డిపిఓ అరుణ, అధికారులు పాల్గొన్నారు

దాడికి పాల్పడిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి

మచిలీపట్నం మండలం పాత పల్లి తుమ్మ పాలెం గ్రామానికి చెందిన చాలంచలం కొండయ్య మరి కొంతమంది గ్రామస్తులు కలెక్టర్‌ను కలసి అర్జీ అందించారు. తాము యానాది కులస్తులమని, గత 20 సంవత్సరాలుగా తాటాకుల పాకలు వేసుకుని 25 కుటుంబాలు సముద్రం అంచున మడ అడవుల్లో పీతలు పట్టుకొని జీవనం సాగిస్తున్నామని, ఈనెల 9 వ తేదీన విశ్వనాథ పల్లి నాగేశ్వరమ్మ వారి బంధువులతో వచ్చి తమపై దాడి చేసి పాకలు పీకి వేసి బెదిరించారని తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు.

కొత్త ఫిల్టర్ బెడ్ లు ఏర్పాటు చేయాలి

అవనిగడ్డ మండలం వేకనూరు గ్రామానికి చెందిన తుంగ మురళీకష్ణ తమ గ్రామ పంచాయితీ పరిధిలోని రక్షిత మంచినీటి పథకానికి 40 సంవత్సరాల క్రితం సిమెంట్ పైపులు వేయడం జరిగిందని తెలిపారు. వాటికి మరమ్మతులు రావడం జరుగుతుందని, వర్షాకాలంలో పైపుల్లోకి మురుగునీరు చేరి కుళాయి నీరు కలుషితం అవుతుందని ప్రతి ఇంటికి నీరు పూర్తిస్థాయిలో అందక ఇబ్బందులు పడుతున్నామని కొత్త ఫిల్టర్ బెడ్ లు ట్యాంక్ దగ్గర ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు.

పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

అవనిగడ్డ మండలం మోదుముడి గ్రామానికి బచ్చు గదాధర్ మాట్లాడుతూ నడకుదురు గ్రామ పంచాయతీ కార్యదర్శి గతంలో అవనిగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేసినప్పుడు గ్రామ పంచాయతీ రికార్డుల్లో పలు తప్పుడు బిల్లులను సష్టించి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారని విజిలెన్స్ విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

మచిలీపట్నం కాంగ్రెస్ నగర, మండల అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆమోదంతో మచిలీపట్నం నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా అబ్దుల్ మతీన్, మచిలీపట్నం రూరల్ మండల అధ్యక్షుడుగా మట్ట బాల నాగేశ్వరరావుదత్తుడు లని నియమిస్తు నియామక పత్రాలు కష్ణా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గొల్లు కష్ణ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గొల్లు కష్ణ మాట్లాడుతూ గ్రామ, వార్డు స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కాంగ్రెస్ నాయకులు కొడమంచలి చంద్రశేఖర్, చిలుకోటి ప్రసాద్,పేరిశెట్టి నాగరాజు, సయ్యద్ నూరుద్దీన్ పాల్గొన్నారు.

అసత్య ఆరోపణల ఖండన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సాక్షి పేపర్లో దళిత మహిళ గ్రీష్మ గురించి రాసిన రాతలను ఖండిస్తున్నామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన టిడిపి నాయకులతో కలిసి వల్లూరుపాలెంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడారు. విద్యావంతురాలు కావలి గ్రీష్మపై సాక్షిలో తప్పుడు రాతలు రాయడం చాలా బాధాకరమని, ఆరోజు మహానాడులో గ్రీష్మ మాట్లాడిన మాటలను వక్రీకరించి తప్పుగా సాక్షి పేపర్ లో రాయడం బాధాకరమన్నారు. పిఎసిఎస్ బ్యాంక్ అధ్యక్షులు ఆచంట కోటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ నిర్వహణ కార్యదర్శి యేమినేని వెంకటేశ్వరరావు, వల్లూరు పాలెం గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడే వాసు పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : పుట్టపర్తి మండలం నల్లభల్లి పంచాయతీలో నిబంధనలకు విరుద్ధంగా పని చేయమని ఒత్తిడి చేసి, చేయనందుకు వారిపై భౌతికంగా దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సంఘం గుడివాడ యూనిట్ తీవ్రంగా ఖండించింది. సోమవారం గుడివాడ మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి బివై విష్ణు ప్రసాద్, మండల పరిషత్ విస్తరణ అధికారి శ్రీనివాసరావులు సంఘీ భావం తెలియజేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శుల సంఘం కష్ణా జిల్లా గుడివాడ యూనిట్ కార్యదర్శులు మాట్లాడుతూ రోజు రోజుకి పెరిగిపోతున్న సర్వే లు ఇతర పని భారం వలన కార్యదర్శులు తీవ్ర వత్తిడికి లోనవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మండలంలోని పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'ఫీజుపోరు' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో యువతకు విద్యార్థులకు చేస్తున్న అన్యాయానికి నిరసనగా ఈ నెల 12న కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే యువత విద్యార్థి పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసిన ఫీజు రీయంబర్మెంట్ కింద ఇవ్వాల్సిన రూ 4600 కోట్లు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ పోరు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఈనెల 12వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తలపెట్టిన ఫీజు పోరు నిరసన కార్యక్రమానికి తరలిరావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ కోటబ్రోలు నాగు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని మామిడి కోళ్ల గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, పడమట సుజాత , వెంకటేశ్వర నాయక్ , మట్ట కమల , పోస్టల్ రాజు, కుంపటి మాధవి , రాయవరపు మరియమ్మ, కాటూరి ధనలక్ష్మి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి కార్యాలయము, కొర్నిపాడు

టెండరు ప్రకటన

ఆర్.ఒ.సి.నెం. /2025 **తేది:10-3-2025**

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, కొర్నిపాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ ఉదహరించిన పనులు ది. 01-4-2025 నుండి ది. 31-3-2026 వరకు అనగా ఒక సం॥ కాలమునకు పనిచేయుటకు గాను ది. 13-3-2025 వ తేదీ గురువారం ఉదయం 11-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం 1-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హీమపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండరుల దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	కాలము	ధరావత్తు రూ.
1.	రక్షిత మంచినీటి సరఫరా పథకం నిర్వహణకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రము
2.	వీధి దీపముల రిపేర్లు మరియు నిర్వహణ పనులకు -1 (ఒక వ్యక్తి సేవలు)	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రము

నోట్ : 1) గతంలో పంచాయతీ నందు పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) గ్రామపంచాయతీ వారి ఆమోదము మేరకు టెండర్లు ఖాయపరచబడును. 3) పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లించబడును. 4) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అదికారము కలదు. 5) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. 6) సింగిల్ టెండర్లు ఆమోదించబడవు.

సం॥ శ్రీమతి దూడల లోకేశ్వరి
సర్పంచ్
గ్రామపంచాయతీ, కొర్నిపాడు

సం॥ జి.బాబు రాజేంద్రప్రసాద్
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, కొర్నిపాడు

గ్రామ పంచాయతీ కార్యాలయం - తక్కెళ్ళపాడు

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్ఓసి.నెం.. **తేదీ. 10.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, తక్కెళ్లపాడు గ్రామ పంచాయతీ సంబంధించి ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది. 14-3-2025వ తేదీ ఉదయం గం. 11.00 నుండి మద్యాహ్నం గం. 1.00ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు సాయంత్రం గం. 2.30 ని. లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట లేక తిరస్క రించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	వీధి లైట్ల నిర్వహణ .. ఒకరు	రూ. 1000/-
2.	పారిశుద్ధ్య పనుల నిర్వహణ.. ఒకరు	రూ. 1000/-
3.	మంచినీటి పనుల నిర్వహణ... ఒకరు	రూ.1000/-

గమనిక: 1.గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన వారికి ప్రాధాన్యత.
2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును. 3.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపబడును.

మార్కపూడి ఏసమ్మ
సర్పంచ్, తక్కెళ్ళపాడు

యు.సాయి
పంచాయతీ కార్యదర్శి, తక్కెళ్ళపాడు

CHANGE OF NAME

I Subbalakshmi Purnima, W/O Tumpudi Aswani Kumara Swamy, C/o: Tumpudi Aswani Kumar Swamy D.No :7-88,4th Floor,Om Lakshmi Narayana Nilayam , S.C.R Center , Skoda Showroom Opposite Street , Brundhavan Appartment Road ,Prasadampadu , N.T.R District, Andhra Pradesh -521108.

Although I am a resident of the above address **(Tumpudi Subbalakshmi Poornima)**, through which I will sneak up my name. As Subbalakshmi Purnima (**Tumpudi Subbalakshmi Poornima**) is the letter "U" in my name instead of the letter "U", I am newly adding "OO" in the place of "U" in my name I am informed that I have changed the letter mistake.

For all purposes, including official records, identity and future correspondence, my name should be identified as the new name **TUMPUDI SUBBALAKSHMI POORNIMA.**

ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - వీరులపాడు : ఎన్‌టిఆర్ జిల్లాలోని వీరులపాడు మండలం నందలూరు, గండేపల్లి, బొదవాడ, జమ్మవరం గ్రామాలకు సెంటినీ ఫ్యాక్టరీ వలన నీటి సమస్యతోపాటు వాతావరణ కాలుష్యం, ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని, ఇప్పటికయినా ఆ ఫ్యాక్టరీపై తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోటా కళ్యాణ్ నేతృత్వంలో పలు గ్రామాలకు చెందిన బాధిత రైతులు జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశను కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వారు పాల్గొని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనికి ముందు కలెక్టరేట్ వద్ద కొద్ది సేపు బాధిత రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కోటా కళ్యాణ్ మాట్లాడుతూ నందలూరు గ్రామ యేటి ఒడ్డున సెంటినీ ఫ్యాక్టరీ వారు మరొక ఫ్యాక్టరీని నిర్మించారన్నారు. ఈ ఫ్యాక్టరీకి అవసరమైన నీటి కోసం నాలుగైదు హెవి బోర్లు వేసే ప్రయత్నంలో ఉన్నారన్నారు. ఈ బోర్లు వేసినట్లయితే రెండు కిలోమీటర్ల పొడవున భూగర్భ జలాలు అడుగంటి, ప్రజలకు నీటి సమస్య తలెత్తే ప్రమాదం ఉందని, ఫ్యాక్టరీ నిర్వహణ తీరుపై విచారణ జరిపించి, యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

హాస్టల్‌ను వినియోగంలోకి తేవాలి : సిపిఎం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలోని బిసి సంక్షేమ హాస్టల్‌ను నిరుపయోగంగా ఉంచడం వల్ల అది శిథిలావస్థలోకి వచ్చిందని ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి హాస్టల్‌ను వినియోగంలోకి తీసుకురావాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలో నిరుపయోగంగా ఉన్న బిసి హస్టల్‌ను సిపిఎం నాయకులు లంకా సురేంద్ర, రేపాని కొండ, మహిళా నాయకురాలు రజనీలతో కలసి ఆర్‌సిపి రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కాలనీకి మొదట ఉన్న హస్టల్ నిరుపయోగంగా ఉండడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి హాస్టల్‌ను ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిచో శిథిలావస్థలో ఉన్న హాస్టల్‌ను పడగొట్టి ఆట స్థలంగా మార్చాలని కాలనీ వాసులు కోరుతున్నారన్నారు.

బుద్ధప్రసాద్ వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని తాలిబాన్లలతో పోల్చడం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాదుకు తగదు అని వైసిపి అభిమాని యువ నేత బడే గౌతం హితవు పలికారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రాచీన కాలంలో ప్రముఖ బౌద్ధ క్షేత్రంగా విరాజిల్లిన ఘంటసాల వైభవాన్ని వివరిస్తున్న క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తాలిబన్లతో పోల్చడం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రస్తుతం తాలిబన్ల పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్కు వందలాది కోట్ల రూపాయల నిధులు పంపిస్తూ ఉంటే వైసీపీని తాలిబన్లతో పోల్చడం హాస్యాస్పదమన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఘంటసాల లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబడు తుందని చెబుతున్న బుద్ధ ప్రాజెక్టును అప్పుడు ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. అసెంబ్లీలో మాట్లాడడానికి ఎన్ని సార్లు అవకాశం వచ్చినా నియోజకవర్గం నుండి నిధులు రాబట్టడంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పూర్తిగా విఫలమవుతున్నారని గౌతమ్ విమర్శించారు.

వైభవంగా తిరుపతమ్మ కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం వీరవల్లి శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి ఉత్సవాలు సందర్భంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి అమ్మవారికి లంక వంశీస్తులు తరుపున లంక సురేంద్ర మోహనబేనర్జి అల్లుడు కోనేరు కోటేశ్వరరావు విజయలక్ష్మీ పట్టువస్త్రాలు సమర్పించారు. మంగళ వాయిద్యాలు , మేళాతాళాలు నడుమ ఇంటి వద్ద నుంచి ఊరేగింపు వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు లంక సురేంద్రమోహన బేనర్జి , గుండపనేని ఉమావరప్రసాద్, గుండపనేని ఉమావరప్రసాద్ , ధర్మకర్తలు నందమూరి కష్ణప్రసాద్ లంక రవిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

భారీగా పోలీసుల బందోబస్తు

అంగన్వాడీలకు మద్దతు పలుకుతూ మాట్లాడుతున్న ఎంఎల్సి కెఎస్ లక్ష్మణరావు, సిఐటియు, ఐఎఫ్టియు, ఏఐటియుసి నాయకులు

అంగన్వాడీల ఆగ్రహం

చలో విజయవాడ విజయవంతం

ఎండలో సైతం రోడ్డుపై బైటాయించి నేతల ప్రసంగాలను ఆలకిస్తూ...

అంగన్వాడీలతో కిక్కిరిసిన ధర్నాచౌక్

పసిపిల్లలతో సహా అక్కడే...

రోడ్డు పక్కన బైటాయించిన అంగన్వాడీలు

అక్కడే ఒక ముద్ద తిని....

సిసి కెమెరాలతో పోలీసుల నిఘా

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు సీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.